ONE click
ePaper
www.shanmukhavelugu.com

షణ్ముఖ
SHANMUKHAVELUGU
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers

PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 263

గురువారం 08 అకోబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

టీడీపీ కార్యకర్తల కోసం పదవులు రిజర్వ్..



150 మందికి లోకేశ్ బంపర్ ఆఫర్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 07)

తెలుగుదేశం పార్టీపై తనదైన ముద్రవేసేలా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కడప మహానాడులో కార్యకర్తే అధినేత అంటూ పిలుపునిచ్చిన లోకేశ్ ఇప్పుడు ఆ నినాదాన్ని నిజం చేసేలా అడుగులు వేస్తున్నారు. పార్టీని నమ్ముకుని ఉన్న పార్టీ కోసం పనిచేసిన నాయకులను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా, వారి కోసం నామినేటెడ్ పదవులను రిజర్వు చేయాలని నిర్ణయించారు. ఈ విషయమై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి ఆయన అనుమతి కూడా తీసుకున్నారని అంటున్నారు. దీంతో టీడీపీలో క్షేత్రస్థాయిలో పనిచేసిన సుమారు 150 మందికి త్వరలో నామినేటెడ్ పోస్టులు దక్కనున్నాయని అంటున్నారు.తెలుగుదేశం పార్టీలో తన ఆరంగేట్రం నుంచి నారా లోకేశ్ తనదైన ముద్ర కోసం ప్రయత్నిస్తున్నారు. తొలిసారిగా కార్యకర్తల సంక్షేమ నిధికి రూపకల్పన చేసి కార్యకర్తల మనసులను గెలుచుకున్నారు. ఆపద సమయంలో అపన్నహస్తం అందించేలా టీడీపీ సభ్యత్వం ఉన్నవారికి బీమా చేయించారు. ఆ తర్వాత కార్యకర్తల కోసం తాను ఉన్నానంటూ పలు కార్యక్రమాలను లోకేశ్ తీసుకువచ్చారు. ప్రధానంగా సోషల్ మీడియా ద్వారా కార్యకర్తలకు అండుబాటులో ఉండటమే కాకుండా, టీడీపీ కోసం పనిచేసి ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య వంటివారి కుటుంబ సభ్యులకు వెన్నుదన్నుగా నిలిచారని చెబుతున్నారు. ఈ క్రమంలోనే ఇప్పుడు నామినేటెడ్ పోస్టుల్లోనూ కార్యకర్తలకు ▶2లో

ఏపీలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేయబోతున్నాం

కుప్పం, శ్రీకాకుళం విమానాశ్రయాలకు భూసేకరణ పూర్తయిందన్న రామ్మోహన్ నాయుడు

భోగాపురం ఎయిర్‌పోర్టుతో పారిశ్రామికంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని ధీమా

విశాఖ ఎకనామిక్ రీజియన్ త్వరలోనే వాస్తవరూపం దాల్చుతుందన్న కేంద్ర మంత్రి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 07) ఏపీలో కొత్త విమానాశ్రయాలను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. శ్రీకాకుళం, కుప్పం, నాగార్జున సాగర్ సమీపంలో, అమరావతి వంటి ప్రాంతాల్లో ఈ నూతన విమానాశ్రయాలు రానున్నాయని చెప్పారు. ఇప్పటికే శ్రీకాకుళం, కుప్పం ఎయిర్‌పోర్టులకు భూసేకరణ ప్రక్రియ ▶2లో

పాతికేళ్ల ప్రజా ప్రస్థానం.. ప్రధాని మోదీకి ఏపీ కేబినెట్ అభినందన తీర్మానం

25 ఏళ్ల ప్రజా ప్రస్థానాన్ని కొనియాడిన రాష్ట్ర మంత్రివర్గం

భారత్ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై పెంచారని ప్రశంస

దూరదృష్టి, సమర్థ పాలనతో దేశానికి దిశానిర్దేశం చేస్తున్నారని కితాబు

దేశసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 07)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఆయనకు ఘనంగా అభినందనలు తెలియజేసింది. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా దేశానికి స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని అందిస్తున్నారని కొనియాడుతూ రాష్ట్ర కేబినెట్ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించింది. అసాధారణ క్రమశిక్షణ, నిబద్ధత, గొప్ప దార్శనికతతో మోదీ దేశానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని మంత్రివర్గం ప్రశంసించింది.తన దార్శనికత, స్పష్టమైన లక్ష్యాలు, సమర్థవంతమైన పాలనతో భారత్‌ను ప్రపంచపటంలో అత్యున్నత స్థానంలో నిలిపారని తీర్మానంలో పేర్కొంది. మౌలిక సదుపాయాలు, సాంకేతికత, సంక్షేమం, ▶2లో



ప్రకృతిని పరిరక్షిస్తూ అభివృద్ధికి బాటలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 07)

ప్రకృతిని పరిరక్షిస్తూ అభివృద్ధికి బాటలు వేయడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్రంలో నగరవనాలు, ఎకో టూరిజం ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. బాపట్ల, చీరాల, కోటప్పకొండ, వినుకొండ, పిడుగురాళ్ల, మాచర్లలో ఏర్పాటు చేసిన 6 నగరవనాలు, వెలుగోడులో నల్లమల జంగిల్ సఫారీ, మారేడుమిల్లిలో ట్రెక్కింగ్ రూట్, అరోమా కెనపీ వాక్‌కు సంబంధించి 3 ఎకో టూరిజం ప్రాజెక్టులను మంగళవారం ఆయన తన క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు.ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. రూ.13 కోట్ల వ్యయంతో 305 హెక్టార్లలో ఈ ఆరు నగరవనాలను అభివృద్ధి చేశామని చెప్పారు. తాజాగా ప్రారంభమైన వాటితో కలిపి రాష్ట్రంలోని నగరవనాల సంఖ్య 25కు చేరిందన్నారు.

"ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా వెలుగోడులో జంగిల్ సఫారీ అందుబాటులోకి తీసుకొచ్చాం. దీని ద్వారా నల్లమల అటవీ ప్రాంత సహజ సౌందర్యాన్ని ఆస్వాదించడంతో పాటు వన్యప్రాణులను వాటి ఆవాసాల్లో వీక్షించే అవకాశం పర్యాటకులకు లభిస్తుంది. ▶2లో

డ్వాక్రా రుణాల పంపిణీలో దేశంలోనే ఏపీ నంబర్ వన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 07) డ్వాక్రా మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచిందని రాష్ట్ర సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. వారు తీసుకున్న రుణానికి నెలవారీ వాయిదాల చెల్లింపులోనూ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. జాతీయ స్థాయిలో ఎన్‌పీఏల సగటు 1.78% కాగా.. అది ఆంధ్రప్రదేశ్‌లో 0.67 శాతమేనని పేర్కొన్నారు. మంగళగిరిలోని తెడేపా కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. '2025-26 ఏడాదికి డ్వాక్రా మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ.33,614 కోట్లు రుణంగా అందించి దేశంలోనే రికార్డు సృష్టించాం. ఈ రుణాలపై బ్యాంకులు ఇప్పటివరకు వసూలు చేస్తున్న ప్రాసెసింగ్ ఛార్జీలు, ఇన్‌స్పెక్షన్ ఛార్జీలు, లెడ్జర్ తదితర ఛార్జీలను రద్దు చేసేలా చర్యలు తీసుకున్నాం. దీని వల్ల ఒక్కో సంఘానికి ఏడాదికి రూ.32,500 వరకు లబ్ధి చేకూరనుంది' అని వివరించారు. 'క్షేత్రస్థాయిలో డ్వాక్రా మహిళలకు చేయూత అందించేందుకుగాను విధులు నిర్వహిస్తోన్న ▶2లో

రాయలసీమకు ఏం చేశారు? రూ.24,000 కోట్లు ఎక్కడ?

చంద్రబాబుపై రోజా ఫైర్

రాయలసీమలో కరవు, సాగునీటి సమస్యలపై ప్రభుత్వం విఫలమైందని రోజా విమర్శ

కరవు, చంద్రబాబు కవలలుగా అభివర్ణన

ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రకటించాలని సవాల్



'25 ఏళ్ల' సేవకు హ్యాట్సాఫ్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,అక్టోబర్ 07)

ప్రభుత్వాధినేతగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల నిరంతరాయ అధికార ప్రస్థానాన్ని కేంద్ర క్యాబినెట్ కొనియాడింది. తొలుత గుజరాత్ ముఖ్యమంత్రిగా, ఆ తరవాత ప్రధానిగా ఆయన 'దేశమే ప్రథమం.. పౌరులే ప్రథమం' అంటూ అసాధారణ ప్రయాణం చేశారని ప్రశంసించింది. మంగళవారం జరిగిన క్యాబినెట్ సమావేశం.. మోదీ నాయకత్వాన్ని బలపరుస్తూ తీర్మానం చేసింది. 'గుజరాత్‌లో ఆయన నాయకత్వంలో 3 అత్యద్భుత విజయాలు.. కేంద్రంలోనూ 3 ఘన విజయాలు.. ఆయనకు ప్రజల్లో ఉన్న శాశ్వత విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయి' అని తీర్మానంలో పేర్కొంది. క్యాబినెట్ భేటీ అనంతరం వివరాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. "ప్రధాని మోదీ 25 ఏళ్ల అధికార ప్రస్థానం భారతీయ ప్రజాస్వామ్య శక్తికి నిదర్శనం. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి ముఖ్యమంత్రి నుంచి ప్రధాన మంత్రి వరకూ ఎదిగి 25 ఏళ్లుగా ప్రజల కోసం పని చేస్తూ రావడం అన్నది మన ప్రజాస్వామ గతిశీలతకు ఉదాహరణ. స్పష్టమైన, నిజాయతీతో కూడిన విధానాలకు ప్రజలు అండగా ఉంటారన్న విషయాన్ని మోదీ ప్రజా జీవితం చాటి చెప్పింది" అని తీర్మానం చేశామని తెలిపారు.



12 అజెండా అంశాలకు ఆమోదం

తెలిపిన ఏపీ కేబినెట్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 07)

అమరావతి: ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజా సేవా ప్రస్థానాన్ని అభినందిస్తూ ఏపీ కేబినెట్ ప్రత్యేక తీర్మానం ఆమోదించిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. 'తల్లికి వందనం'కు రూ.10,208 కోట్లు కేటాయించి 68.05 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి కల్పించడంతో పాటు.. వసతి గృహాలు, గురుకులాల డైట్ ఛార్జీలను 10 శాతం పెంచినట్లు చెప్పారు. విదేశీ, ప్రైవేట్ వర్సిటీలను ఆకర్షించే ఉన్నత విద్యా విధానం-2026, గిరిజన విద్యార్థులకు ఐఐటీ-జేఈఈ, నీట్ కోచింగ్ సెంటర్, రేపల్లె ఆస్పత్రి విస్తరణ వంటి కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. విధి నిర్వహణలో మృతిచెందిన ఆశా కార్యకర్తలకు రూ.1.50 లక్షల వరకు గ్రాట్యుటీ, కొండేపిలో గురుకులానికి 7 ఎకరాలు, ఆలయాభివృద్ధికి 7.66 ఎకరాల కేటాయింపుతో పాటు పేదల ఇళ్ల స్థలాల సమస్యల పరిష్కారానికి మంత్రుల సబ్‌కమిటీ ఏర్పాటు చేసినట్లు పార్థసారథి తెలిపారు.

కేబినెట్ భేటీలో 12 అంశాలకు ఆమోదం..

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన దాదాపు 3 గంటల పాటు సాగిన కేబినెట్ భేటీలో 12 అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. హార్టికల్చర్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ కోసం రూ.20.62 కోట్ల మీ ప్రాజెక్టుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. విశాఖ మరికవలసలో గిరిజన విద్యార్థుల కోసం కోచింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ▶2లో

పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తాం

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, అక్టోబర్ 7)

పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం పట్టణంలోని 22వ వార్డులో కమల హౌసింగ్ సొసైటీలో సిసి రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రూ.35 కోట్ల రూపాయలతో హెచ్ఏఎం నిధుల ద్వారా మార్కాపురం పట్టణంలో సీసీ రోడ్లు వేస్తామని త్వరలోనే వీటిని పూర్తి చేస్తామని జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తామని, అందుకే ఇప్పుడు రూ.35 కోట్లతో మార్కాపురం పట్టణంలోని ప్రతి వార్డులో సిసి రోడ్లు వేసి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దామని అదే కాక త్వరలోనే ఇంటింటికి పైపులైన్ స్కీమ్ పూర్తి చేసి శివారు ప్రాంతాలకు కూడా త్రాగునీరు అందించే ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. తెలుగుదేశం పార్టీకి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ల వంటివని రెండిటి కలయికే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం నాయకులు, వార్డు తెలుగుదేశం నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

నక్కలదిన్నె పీహెచ్‌సీలో మెగా వైద్య శిబిరం

183 మందికి వైద్య పరీక్షలు

21 మంది రక్తదానం





(షణ్ముఖ వెలుగు, కడప, అక్టోబర్ 7)

చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించిన సేవా సంకల్ప అభియాన్ మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో 183 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్సలు, మందులు అందించినట్లు వైద్యాధికారి డాక్టర్ పి ఓబులేసు తెలిపారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, 14 ఏళ్ల బాలికలు, వృద్ధులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్‌తో పాటు సాధారణ జ్వరాలు, అంటువ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. రిమ్స్ డెంటల్ కళాశాల వైద్యులు దంత పరీక్షలు, కంటి వైద్యులు నేత్ర పరీక్షలు నిర్వహించారు. జి.వి. సత్రం వైద్యాధికారి డాక్టర్ సుధా గర్భిణులకు ప్రత్యేక పరీక్షలు చేశారు. ఈ శిబిరంలో ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో 21 మంది రక్తదానం చేశారు. 14 ఏళ్ల బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు టీకాలు వేశారు. అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణులకు పోషకాహారం, వ్యక్తిగత ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ నాయకుడు ఒంటేరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజారోగ్య పరిరక్షణలో ఇటువంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాచనూరు సుబ్బరాయుడు, మండల అధ్యక్షుడు సుబ్బరామిరెడ్డి, రవీంద్ర, వైద్యులు కిరణ్ కుమార్, తేజ, ఆరోగ్య విస్తరణ అధికారి ఎం. రాఘవయ్య, డిప్యూటీ హెచ్ఈఓ జయప్రకాశ్, సూపర్‌వైజర్లు ప్రసాద్, భవానీ, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

టీడీపీ కార్యకర్తల కోసం పదవులు రిజర్వు..

అగ్ర తాంబూళం దక్కాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో లోకేశ్ కీలక నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు.ఇక మంత్రి లోకేశ్ తీసుకున్న నిర్ణయంతో టీడీపీలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న 150 మందికి త్వరలో పదవులు దక్కే అవకాశం ఉందని అంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 సెప్టెంబరులో తొలివిడతలో 20 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించారు. వీరి పదవీ కాలం ఈ నెలతో ముగియనుందని అంటున్నారు. పార్టీలో అందరికీ సమాన అవకాశాలు ఇవ్వాలనే ఆలోచనతో ప్రస్తుతం పదవుల్లో ఉన్న చాలా మందికి రెన్యువల్ చేసే అవకాశం లేదని అంటున్నారు. వీరిస్థానంలో గత ప్రభుత్వంపై ధైర్యసాహసాలతో పోరాడి తెగువ చూపిన కార్యకర్తలకు పెద్దపీట వేయాలని వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు.

2024లో రెండు విడతలు సుమారు 148 పదవులను భర్తీ చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ పదవులు అన్నింటిని ఇప్పుడు కొత్తవారికి ఇవ్వాలని తీసుకున్న నిర్ణయం తీవ్ర చర్చనీయాంశం అవుతోంది. అయితే సహజంగా పదవుల కోసం ఏ పార్టీలో అయినా పైరవీలు ఉంటాయి. ఎమ్మెల్యేలు, ఎంపీల సిఫార్సుతోనే పదవులు కట్టబెట్టే సంస్కృతి ఇప్పటివరకు ఉందని పరిశీలకులు చెబుతున్నారు. టీడీపీ కూడా ఇప్పటివరకు ఇదే విధానాన్ని అవలంబించిందని అంటున్నారు. అయితే నారా లోకేశ్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక ఈ విధానాన్ని సంస్కరించాలని నిర్ణయం తీసుకున్నారని చెబుతున్నారు. సిఫార్సులు లేకుండా వచ్చే నెలతో ఖాళీ అయ్యే పదవులు అన్నింటిని భర్తీ చేస్తామని మంత్రి లోకేశ్ బహిరంగంగా ప్రకటించారు.పనితీరే ఆధారంగా కార్యకర్తల ఎంపిక ఉంటుందని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన కార్యకర్తలను గుర్తించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని చెబుతున్నారు. గతంలో చేపట్టిన 'బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంతోపాటు పార్టీ సభ్యత్వ నమోదును విజయవంతం చేసిన వారు, పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సుపరిపాలనకు తొలి అడుగు, రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాల్లో బాగా పనిచేసిన వారిని గుర్తించనున్నట్లు చెబుతున్నారు. మొత్తం ఆరు అంశాలను పరిశీలించి కనీసం ఐదింటిలో మెరుగైన ఫలితాలు సాధించేలా పనిచేసిన వారికి పదవులు కట్టబెట్టాలని నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. దీంతో మంత్రి లోకేశ్ నిర్ణయం పార్టీ వర్గాల్లో విస్తృత చర్చనీయాంశంగా మారిందని అంటున్నారు.

ఏపీలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు చేయబోతున్నాం

పూర్తయిందని మంత్రి స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు.భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంతో ఉత్తరాంధ్ర ప్రాంతం ఒక మినీ ఎకనామిక్ సిటీగా రూపాంతరం చెందనుందని కేంద్ర మంత్రి అన్నారు. ఈ ఎయిర్‌పోర్టు ఈ ప్రాంత అభివృద్ధికి ఒక చోదకశక్తిగా పనిచేస్తుందని, వలసలను నివారించడంలో కీలకపాత్ర పోషిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఉత్తరాంధ్రలో భారీ పారిశ్రామిక అభివృద్ధి జరగనుందని, భోగాపురం విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణంగా నిలుస్తుందని ఆయన అభివర్ణించారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'విశాఖ ఎకనామిక్ రీజియన్' కూడా త్వరలోనే వాస్తవరూపం దాల్చనుందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

రాయలసీమకు ఏం చేశారు? రూ.24,000 కోట్లు ఎక్కడ?

(షణ్ముఖ వెలుగు, అమరావతి,అక్టోబర్ 07)

ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాయలసీమలో కరవు, సాగునీటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని, అభివృద్ధిపై కేవలం గొప్పలు చెబుతోందని ఆమె ఆరోపించారు. చిత్తూరులో మీడియాతో ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ మాటలకు, క్షేత్రస్థాయి వాస్తవాలకు పొంతన లేదన్నారు."రాయలసీమపై ప్రేమ ఉందని చెబుతారు. కానీ ఈ ప్రాంతానికి ఏం చేశారు? రూ.24,000 కోట్లతో ప్రాజెక్టులు చేపట్టామని అంటున్నారు. అవి ఎక్కడున్నాయో ప్రజలకు చూపించండి" అని రోజా సవాల్ విసిరారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ప్రకటించాలని డిమాండ్ చేశారు. కరవు, చంద్రబాబు కవలలని, ప్రస్తుత పాలనలో నీటి కొరత మరింత తీవ్రమైందని ఆమె వ్యాఖ్యానించారు.వైఎస్ రాజశేఖర రెడ్డి, జగన్ హయాంలో చేపట్టిన సాగునీటి, వ్యవసాయ చర్యల నుంచి ప్రభుత్వం పాఠాలు నేర్చుకోవాలని రోజా సూచించారు. 'రైజింగ్ రాయలసీమ' అంటూ నినాదాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, కొత్తగా ఎన్ని ఎకరాలకు సాగునీరు అందించారో అధికారిక లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పోటీ పడుతున్నారని ఆమె ఆరోపించారు.

డ్వాక్రా రుణాల పంపిణీలో దేశంలోనే ఏపీ నంబర్ వన్

వీవోఏలపై ఉండే పనిభారాన్ని తగ్గించేందుకు 'ఈ-నారీ' వ్యవస్థను తీసుకొచ్చాం' అని వెల్లడించారు. చిన్న పరిశ్రమలకు గ్రోత్ ఫండ్‌తో ప్రయోజనం సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల కోసం రూ.10 వేల కోట్లతో 'ఎస్ఎంఈ గ్రోత్ ఫండ్' ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం పట్ల ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 'ఈ ఫండ్ సూక్ష్మస్థాయి నుంచి ఎదిగే క్రమంలో పరిశ్రమలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక మూలధన కొరతను తీరుస్తుంది. ఆధునిక సాంకేతికత, గ్లోబల్ వాల్యూ చెయిన్ భాగస్వామ్యంతో మన ఎంఎస్ఎంఈలు ప్రపంచ మార్కెట్‌లో పోటీపడతాయి. టైర్-2, టైర్-3 నగరాల్లోని పారిశ్రామిక క్లస్టర్లకు ఈక్విటీ మద్దతు లభిస్తుంది. స్థానికంగా భారీగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి" అని ఆయన పేర్కొన్నారు.

12 అజెండా అంశాలకు ఆమోదం తెలిపిన ఏపీ కేబినెట్

కేబినెట్ భేటీకి మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్‌రెడ్డి, సత్యకుమార్ యాదవ్, కందుల దుర్గేష్ గైర్హాజరయ్యారు. కేబినెట్ భేటీ అనంతరం రాజధాని భూముల అంశంపై మంత్రి నారాయణకు సీఎం పలు సూచనలు చేశారు. కేటగిరీ-4, ఎండోమెంట్ భూముల అంశంపై చర్చించారు. భూములకు సంబంధించిన న్యాయపరమైన అంశాలను పరిశీలించిన తర్వాత మరోసారి తన దృష్టికి తీసుకురావాలని సీఎం తెలిపారు.

పాతికేళ్ల ప్రజా ప్రస్థానం.. ప్రధాని మోదీకి ఏపీ కేబినెట్ అభినందన తీర్మానం

పారిశ్రామిక రంగాల్లో దేశాన్ని అభ్యుదయ పథంలో నడిపిస్తున్నారని మంత్రివర్గం స్పష్టం చేసింది. సృజనాత్మకతకు, నూతన ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తూ పారదర్శకమైన, వేగవంతమైన పాలన అందిస్తున్నారని అభిప్రాయపడింది. సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వాములుగా చేస్తూ దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపు నడిపిస్తున్నారని కొనియాడింది.అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రధాని మోదీ దేశానికి స్థిరమైన, పటిష్ఠమైన నాయకత్వాన్ని అందిస్తున్నారని కేబినెట్ వెల్లడించింది. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూనే, దేశ ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చి అంతర్జాతీయ వేదికలపై భారత్ గౌరవాన్ని ఇనుమడింపజేశారని ప్రశంసించింది. వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా ప్రపంచ దేశాలతో దౌత్య సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కృషి అనిర్వచనీయమని అభిప్రాయపడింది.

ఆధునిక, సాంకేతిక, స్వయం సమృద్ధి కలిగిన నవభారత నిర్మాణానికి ప్రధాని మోదీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు తీర్మానం తెలిపింది. మోదీ దార్శనికత, రాజనీతిజ్ఞతతో భారత ప్రగతికి పటిష్ఠమైన పునాదులు పడ్డాయని ఏపీ మంత్రివర్గం అభిప్రాయపడింది. 21వ శతాబ్దం ప్రధాని మోదీ నాయకత్వానిదేనని, దేశసేవలో ఆయన మరిన్ని మైలురాళ్లను అధిగమించాలని ఆకాంక్షిస్తూ కేబినెట్ తన తీర్మానంలో పేర్కొంది.

ప్రకృతిని పరిరక్షిస్తూ అభివృద్ధికి బాటలు

ఈ జంగిల్ సఫారీ ద్వారా 80 కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి లభిస్తుంది. మారేడుమిల్లిలో ట్రెక్కింగ్ రూట్‌తో పాటు రూ.కోటి వ్యయంతో అరోమా కెసిపీ వాక్ ప్రాజెక్టులను అభివృద్ధి చేశాం. ఈ ప్రాజెక్టులు మారేడుమిల్లి పర్యాటకానికి అదనపు ఆకర్షణలుగా నిలుస్తాయి" అని పవన్‌కల్యాణ్ అన్నారు. వైల్డ్ ఆర్నమెంటల్ ప్లాంట్స్ ఆఫ్ ద నల్లమల ఫారెస్ట్, ట్రీ ట్రాన్స్‌లొకేషన్ మాన్యువల్ పుస్తకాలను పవన్‌కల్యాణ్ ఆవిష్కరించారు. యూకలిప్టస్ పల్ప్ ప్లాంటేషన్‌కు ఇటీవల కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రమాణ్ ధ్రువీకరణ పత్రం పొందిన ఏపీ అటవీ అభివృద్ధి సంస్థను ఆయన అభినందించారు. కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ కె.నాగబాబు, వినుకొండ, రంపచోడవరం, చీరాల ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, మిరియాల శిరీష, మద్దులూరి మాలకొండయ్య, అటవీ శాఖాధికారులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు కడప జిల్లా కమిటీ వారిని ఆహ్వానించిన పోరుమామిళ్ల ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు

పోరుమామిళ్ల అమ్మవారి శాల అధ్యక్షులు,

పలువురు కమిటీ సభ్యులను సత్కరించిన జిల్లా అధ్యక్షులు

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, అక్టోబర్ 7)

ఈ నెల 11 నుండి 22 వరకు జరగబోవు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి నవరాత్రుల దసరా ఉత్సవాలకు పోరుమామిళ్ల అమ్మవారిశాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు విశ్వనాధుల ప్రసాద్, ట్రెజరర్ మిట్ట వెంకట సుధాకర్ రావు, వైస్ ప్రెసిడెంట్ తులసి సుధాకర్, కమిటీ మెంబర్ చాటకొండు సత్యనారాయణతో పాటు పలువురు ఆర్య కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లం కొండు వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు కేవీ సుబ్బారావు, సెక్రటరీ సివి నాగేశ్వరరావు, ట్రెజరర్ పబ్బతి చంద్రశేఖర్, గౌరవ సలహాదారులు తులసి వెంకట శివ నారాయణ, వాణి విభాగం జిల్లా అధ్యక్షులు తులసి నాగరాజా, వైస్ చైర్మన్ కొలిశెట్టి వెంకటసుబ్బయ్య, తో పాటు పలువురికి దసరా ఉత్సవాలకు ఆహ్వాన పత్రికను అందజేసి కమిటీ సభ్యులకు ఆహ్వానం పలికారు. దసరా ఉత్సవాలకు ఆహ్వానం పలికిన కమిటీ అధ్యక్షులు పలువురికి జిల్లా అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ పలువురిని శాలువాతో సత్కరించి వారికి ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలిజరిగింది, అలాగే కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్,బద్వేలు టిడిపి ఇన్చార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు పివిఎన్ ప్రసాద్, అడ్వకేట్ చంద్ర ఓబుల్‌రెడ్డితో పాటు పలువురికి దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికలు పోరుమామిళ్ల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, కమిటీ సభ్యులు పలువురికి అందజేసి ఆహ్వానం పలికారు.









ఆదిలక్ష్మమ్మకు రూ.20 వేలు ఆర్థిక సహాయం చేసిన సూర్య శ్రీ ట్రస్ట్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 7)

మండలంలోని కంభాలపాడులో నివసించే పొదిలి ఆదిలక్ష్మమ్మకు గత 42 సంవత్సరాల నుంచి తల నుండి కాళ్ల వరకు కణతుల వ్యాధితో బాధపడుతుంది. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబం. తనకొస్తున్న రూ.4,000 పెన్షన్ ఏ మాత్రం సరిపోలేదు. తన కుటుంబం గడవడం, వైద్యం చేయించుకోవటం చాలా కష్టంగా మారిందన్న విషయం ఒంగోలులోని సూర్యా శ్రీ ట్రస్ట్ గురించి తెలుసుకొని ట్రస్టుకు సంప్రదించి సహాయం కోరింది. స్పందించిన ట్రస్ట్ సెక్రటరీ ఎస్‌కె సర్దార్ భాష ప్రవాస భారతీయుడు అనిల్ పోలవరపుతో మాట్లాడి నేరుగా కంభాలపాడు గ్రామంలోని ఆదిలక్ష్మమ్మ నివాసానికి బుధవారం చేరుకుని రూ.20 వేలు పొదిలి ఆది లక్ష్మమ్మ కుమారుడు చిన్న గురుస్వామికి అందజేశారు. అడిగిన వెంటనే స్పందించి సాయం చేసినందుకు ట్రస్ట్‌కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
08.10.26 గురువారం

బుర్రా మధుసూదన్‌ను
గ్రామాల్లో తిరగనివ్వం

టిడిపి యాదవ నేతల స్ట్రాంగ్ వార్నింగ్
2029 ఎన్నికల్లో పోటీ చేసినా మళ్లీ ఓడిస్తాం
మా ఎమ్మెల్యే ఇంటూరి పై అసత్యాలు ప్రచారం చేయిస్తారా ?
మాకు గుర్తింపు, గౌరవం ఆయన వల్లనే కక్ష సాధింపులకు మా నాయకుడు దూరం
వైసీపీ ప్రభుత్వంలో మా పై అక్రమ కేసులు, వేధింపులు
జేఏసీలు, యూనియన్ల నోళ్లు అప్పుడు తెరవలేదేం?
ఒంగోలు ధర్నాలో మొత్తం పెయిడ్ ఆర్టిస్టులే మీడియా సమావేశంలో టిడిపి నేతల ఆగ్రహం



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, అక్టోబర్ 7)

కందుకూరులోని టిడిపి కార్యాలయంలో, పార్టీకి చెందిన యాదవ సామాజిక వర్గం నేతలు బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఇటీవల ఒంగోలులో జరిగిన ధర్నాలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ వారు మాట్లాడారు. కందుకూరు పట్టణంలో వైసిపి నేత దాసరి మాల్యాద్రిపై అక్రమ కేసులు పెట్టాల్సిన అవసరం మా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారికి లేదు. ఎన్నికలు నిర్వహించి తద్వారా మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలన్నదే ఆయన ఆలోచన. ఆర్థిక లావాదేవీల కారణంగా వచ్చిన ఫిర్యాదుపై, పోలీసులు విచారించి మాల్యాద్రి, ఆయన కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేశారు. దానికి ఎమ్మెల్యేకి సంబంధం ఏంటి? లింగసముద్రం మండలం అన్నెబోయినపల్లి గ్రామంలో గంగమ్మ జాతర విషయంలో ఎమ్మెల్యే పై అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. అక్కడ రెండు సామాజిక వర్గాల మధ్య చిన్న గొడవ ఉంది. అన్నదమ్ముల్లా కలిసి ఉండే వారి మధ్య కావాలనే విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. గొడవలు లేకుండా ప్రశాంతంగా జాతర జరగాలని ఎమ్మెల్యే గారు కోరుకుంటున్నారు. అంతే తప్ప జాతర ఆపివేయాలని మా నాయకుడు ఎప్పుడూ చెప్పలేదు. ఒంగోలు ధర్నాలో మాట్లాడిన మిరియం శ్రీనివాసులు పదే పదే పార్టీలు మారుస్తూ, విభేదాలు సృష్టించే వ్యక్తి. కులాన్ని అడ్డం పెట్టుకొని పబ్బం గడుపుకునే అవకాశవాది. డబ్బు కోసం గతంలో కులాల కుంపటి రాజేశాడు. అతని చరిత్ర అందరికీ తెలుసు. అలాంటి వ్యక్తికి గుండె ఆపరేషన్ చేయాల్సివస్తే, ఎమ్మెల్యే నాగేశ్వరావు గారు వెంటనే స్పందించి ఖాజా ద్వారా 4.26 లక్షల మంజూరుకు సిఫార్సు చేశారు. అలాంటి మంచి మనసున్న వ్యక్తిపై నిందలు వేయడం దారుణం. ఇంకోసారి మా ఎమ్మెల్యే గారిపై మిరియం శ్రీనివాసులు నోరు పారేసుకుంటే కచ్చితంగా బుద్ధి చెప్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో, నియోజకవర్గంలో టిడిపికి చెందిన సుమారు 20 మంది యాదవ నేతలపై అక్రమంగా కేసులు పెట్టారు, పోలీసుల చేత హింసించారు. మాజీ మంత్రి హయాంలో వేధింపులు భరించలేక ఊర్లు వదిలిపెట్టి పోయాం. ఆ సమయంలో ఈ జేఏసీ నేతలు ఎక్కడికి వెళ్లారు? అప్పుడు ఎందుకు స్పందించలేదు ? తోటి సోదరులను ఇబ్బందులు పెడుతుంటే ఒక్కరైనా ముందుకు ▶4లో



సిఎం జిల్లా పర్యటకు ముందస్తుగా పటిష్ట భద్రత ఏర్పాట్లు

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, అక్టోబర్ 7)

ఈ నెల 9వ తేదీన మీ భూమి – మీ హక్కు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయనున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జరుగుమల్లి మండలంలోని నర్సింగోలు గ్రామానికి రానున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనను సంబంధించిన ఏర్పాట్ల పై జిల్లా ఎస్పీ, రెవెన్యూ అధికారులు, ఎస్ఎస్‌జి అధికారులు, ఇతర శాఖల అధికారులతో బుధవారం సమీక్షించారు. అనంతరం ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగే హెలిప్యాడ్ ప్రాంతం, హెలిప్యాడ్ ప్రాంతం నుండి ప్రజావేదిక, గ్రామ సభ, అనంతరం పార్టీ కార్యకర్తలతో ముఖ్యమంత్రి నిర్వహించే సమావేశానికి సంబంధించిన సభా స్థలాలను సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. బహిరంగ సభా వద్ద భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల రాకపోకలు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. హెలిప్యాడ్ వద్ద భారీ గేట్లు, ట్రాఫిక్,ప్రజా వేదిక ప్రదేశంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ఇతరుల వాహనాలకు వేర్వేరు గా కేటాయించిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపే విధంగా చూడాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, సీఎం పర్యటన నిమిత్తం పూర్తి స్థాయిలో బందోబస్తును ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, అడిషనల్ ఎస్పీ శాంతి కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యన్ యుగంధర్ బాబు, ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ బాలమురళీకృష్ణ, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఇతర శాఖల అధికారులు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. ▶4లో

మున్సిపల్, పంచాయతీ ఎన్నికల ఏర్పాట్ల పై సమీక్ష



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, అక్టోబర్ 7)

మున్సిపల్, పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం మున్సిపల్, పంచాయతీ ఎన్నికల ముందస్తు ఏర్పాట్లపై నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ పంకజ్ కుమార్ మీనా పాల్గొని అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన ఏర్పాట్లను అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ముఖ్యంగా పోలింగ్ స్టేషన్ల పరిస్థితి, ఎన్నికల సమయంలో భద్రతా పరంగా తీసుకోవాల్సిన చర్యలు, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ ప్రాంతాల గుర్తింపు, ఆయా ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిస్థితిపై కలెక్టర్, ఎస్పీ సమీక్షించారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్‌గా గుర్తించిన ప్రాంతాలపై అధికారులు మరింత లోతుగా పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆయా ప్రాంతాల్లో ▶4లో

వెలిగొండ పునరావాస లేఔట్లలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

అధికారులకు జిల్లా కలెక్టర్ విజయ సునీత ఆదేశం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, అక్టోబర్ 7)

వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజల కోసం ఏర్పాటు చేసిన పునరావాస లేఔట్లలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అధికారులను ఆదేశించారు. బుధవారం మార్కాపురం కలెక్టరేట్‌లో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు వెలిగొండ ప్రాజెక్టు పునరావాస లేఔట్లలో అభివృద్ధి పనుల పురోగతిపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పునరావాస లేఔట్లలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులతో పాటు దేవాలయాలు, చర్చి, ఈద్గా, అంగన్వాడీ కేంద్రాలు, వెటర్నరీ ఆసుపత్రులు తదితర సామాజిక అవసరాలకు సంబంధించిన నిర్మాణాలను ప్రాధాన్యతతో చేపట్టాలని పేర్కొన్నారు. ఆయా పనులకు అవసరమైన ప్రక్రియలను వెంటనే పూర్తి చేసి, పనులు ప్రారంభించేలా





సిఎం చంద్రబాబునాయుడు పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఏపి మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 7)

ఈ నెల 9వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జరుగుమల్లి మండలంలోని నర్సింగోలు గ్రామానికి రానున్న నేపథ్యంలో వీటికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పి రాజా బాబు, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ బి రాజబాబు ▶4లో

బుర్రా మధుసూదన్‌ను
గ్రామాల్లో తిరగనివ్వం



వచ్చి మాట్లాడారా? వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ పెయిడ్ ఆర్టిస్టుల చేత ధర్నాలు చేయిస్తున్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని, ఎమ్మెల్యే నాగేశ్వరరావు పట్ల పెరుగుతున్న ప్రజాదరణను చూసి ఓర్చుకోలేక ఇలాంటి చీప్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. యాదవులను తెలుగుదేశం పార్టీకి, ఎమ్మెల్యేకు దూరం చేయాలన్న కుట్ర జరుగుతోందన్నారు. అందుకు మధుసూదన్ ప్రధాన కారణమన్నారు. గత ఎన్నికల్లో కష్టపడినట్లుగానే ఈసారి కూడా మరింత కష్టపడి ఎమ్మెల్యేగా నాగేశ్వరరావును గెలిపించుకుంటామన్నారు. అంతేతప్ప ఒకరికి లొంగే పరిస్థితి లేదన్నారు. యాదవులంతా తనకే సపోర్ట్ చేస్తారని మధుసూదన్ కలలు కంటున్నారు. అది జరగని పని. 2029లో ఆయన పోటీ చేస్తే మళ్లీ ఓడిస్తాం. వైసీపీలోని యాదవ కుటుంబాలకు మా విజ్ఞప్తి ఏమిటంటే ఆ పార్టీలో మీకు గౌరవం ఉండదు. రాజకీయంగా ఎదగనివ్వరు. పైగా అవమానాలు ఎదురవుతాయి. బుర్రా మాటలు విని మోసపోవద్దు. మీరంతా టిడిపిలోకి రండి. సాదరంగా ఆహ్వానిస్తాం. కలిసి అభివృద్ధిలోకి నడుద్దాం. మన బీసీలను గౌరవించి, గుర్తింపు నిచ్చే ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమే. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మొదటినుంచి బీసీ పక్షపాతి. అందులోనూ యాదవులకు రాజకీయంగా, ఆర్థికంగా ఎన్నో అవకాశాలు కల్పించారు. యాదవ కార్పొరేషన్ డైరెక్టర్, ఇద్దరికి మండల పార్టీ అధ్యక్షులు, ఏఎంసీ వైస్ చైర్మన్, నాలుగు డైరెక్టర్ పదవులు, మాలకొండ చైర్మన్, ఇంకా అనేక పదవుల్లో ప్రాధాన్యత ఇచ్చిన గొప్ప వ్యక్తి. ఇంతకంటే ఏ ప్రభుత్వంలో మనకు న్యాయం జరిగిందో ఆలోచించండి. 40 ఇయర్స్ ఇండస్ట్రీ పాలనలో ఎప్పుడైనా మనల్ని ఉన్నత పదవుల్లో కూర్చోబెట్టారా ? తగిన గుర్తింపు ఇచ్చారా? యాదవ సోదరులందరూ ఒక్కసారి ఆలోచించండి. ఎమ్మెల్యే నాగేశ్వరరావు పై బురదజల్లే పని మానుకోవాలని బుర్రా మధుసూదన్ ను గట్టిగా హెచ్చరిస్తున్నాం. ఎవరి హయాంలో యాదవులకు నష్టం జరిగిందో, ఎవరి హయాంలో యాదవులకు గుర్తింపు వచ్చిందో చర్చించడానికి మేము సిద్ధం. ఆయన ఇకనైనా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలి. ఎమ్మెల్యే పై అవాస్తవాలు మాట్లాడితే ఊరుకోం. మధుసూదన్ యాదవ్‌ను గ్రామాల్లో తిరగకుండా చేస్తాం అని టిడిపి నేతలు ఘాటుగా హెచ్చరించారు. ఈ సమావేశంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, ఉలవపాడు మండల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, ఏఎంసి వైస్ చైర్మన్ పొట్టేళ్ల మురళి, డైరెక్టర్ అమ్మనబ్రోలు మాధవ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మద్దసాని మహేంద్ర, క్లస్టర్ ఇన్చార్జులు చిత్తారి మల్లికార్జున, పోలుబోయిన శ్రీను, పట్టణ నాయకులు సవిడిబోయిన వెంకటకృష్ణ, గుమ్మా శివ, ముచ్చు వేణు, పీలా శ్రీను, మొనపాటి సుబ్బరాజు, గుమ్మడి బ్రహ్మయ్య, సాయి, వలేటివారిపాలెం మండల నాయకులు పెగడ శ్రీను, సాదం సుబ్బారావు, లింగసముద్రం మండల నాయకులు ఎందేటి కోటేశ్వరరావు, నారిబోయిన నారాయణ, వీరనారాయణ, లోమడ ప్రసాద్, కొల్లిబోయిన మనోజ్, బొజ్జా శ్రీను, గుడ్లూరు మండల నాయకులు మేకల మాల్యాద్రి, తిరుపతి వెంకయ్య, పోలుగంగు కృష్ణ, ఉలవపాడు మండల నాయకులు రాచగర్ల శివ, జాజుల రవి, అమ్మనబ్రోలు రమేష్, హనుమంతరావు, హరిబాబు, గొత్తుల జనార్ధన్, మర్రిబోయిన వెంకయ్య, ఎందేటి శ్రీను, ప్రసాదు, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్, పంచాయతీ ఎన్నికల ఏర్పాట్ల పై సమీక్ష

అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రస్తుత పరిస్థితులను సమీక్షించాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయి సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన మౌలిక వసతులు, సిబ్బంది, భద్రతా ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశాన్ని ముందస్తుగా ప్రణాళిక చేసుకుని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అనుకూల వాతావరణాన్ని కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్, ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఓఎస్డీ నవజ్యోతి మిశ్ర, డిపిఓ ఫణీంద్ర కుమార్, డిఎల్‌డిఓ సుజాత, తదితరులు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబునాయుడు పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఏపి మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల

సమీక్షించారు. హెలిప్యాడ్, ప్రజా వేదిక, అనంతరం పార్టీ కార్యకర్తలతో ముఖ్యమంత్రి నిర్వహించే సమావేశానికి సంబంధించిన సభా స్థలాలలో చేపట్టాల్సిన పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్ల పై వివిధ శాఖలకు ప్రత్యేక బాధ్యతలు కేటాయించామన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు పూర్తిచేసేలా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. దీనికోసం ఆర్డిఓ ను సమన్వయ అధికారిగా నియమించామన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశి, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, స్వర్ణ అవార్డు సచివాలయాల అధికారి వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

సిఎం జిల్లా పర్యటకు ముందస్తుగా పటిష్ట భద్రత ఏర్పాట్లు



ట్రాఫిక్ మళ్లింపు ఇలా....

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా 9వ తేదీ ఉదయం నుంచి పోలీసులు ట్రాఫిక్ మళ్లింపు చేపట్టారు. 9న జరుగుమల్లి మండలం, నర్సింగోలు గ్రామం పరిధిలో వాహనాల రాకపోకలకు డైవర్షన్ ఏర్పాటు చేశారు. జరుగుమల్లి వైపు నుండి కామేపల్లి, కొండేపి, పొన్నలూరు వైపు వెళ్లే వాహనదారులు టంగుటూరు–ఉప్పలపాడు–వెన్నూరు మీదుగా కొండేపి వైపు వెళ్లవలసిందిగా తెలియజేశారు. అదే విధంగా పొన్నలూరు, కొండేపి, పీరాపురం, ఎన్ఎన్ కండ్రిక వైపు నుండి జరుగుమల్లి వైపు వచ్చే వాహనదారులు, కామేపల్లి జంక్షన్ నుండి కొండేపి–వెన్నూరు–ఉప్పలపాడు–టంగుటూరు మీదుగా వెళ్ళాలని సూచించారు. ప్రజలు, వాహనదారులు సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించి, పోలీసు శాఖకు సహకరించవలసిందిగా ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు కోరారు.



వెలిగొండ పునరావాస లేఔట్లలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లేఔట్లలో డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా, తాగునీటి సౌకర్యాల పరిస్థితిని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి ప్రాథమిక సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఇంకా నిర్మించాల్సి ఉన్న పాఠశాలలకు సంబంధించి వెంటనే అంచనాలు తయారు చేసి, తదుపరి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పునరావాస కాలనీల్లో నివసిస్తున్న ప్రజల అవసరాలను గుర్తించి, వారికి అవసరమైన అన్ని సదుపాయాలు అందేలా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ వేగంగా పూర్తి చేయాలని అధికారులను స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వెలిగొండ ప్రాజెక్టు ఎస్ఈ అబు తాలిం, కనిగిరి ఆర్డీవో అజయ్ కుమార్, వెలిగొండ ప్రాజెక్టు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

9వ జాతీయ పోషణ మాసంలో ఘనంగా అంగన్వాడీ ఉత్సవాలు

కంభం 3 అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పోషకాహారం పై అవగాహన





(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 7)

కంభం గ్రామంలోని కంభం 3 అంగన్వాడీ కేంద్రంలో 9వ జాతీయ పోషణ మాసం సందర్భంగా అంగన్వాడీ ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త ఏ శారద మాట్లాడుతూ ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు పౌష్టికాహారం అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలామృతం, గుడ్లు, పాలు అందిస్తున్నట్లు తెలిపారు. బాలామృతాన్ని ఒక్కో బిడ్డకు రోజుకు 100 గ్రాముల చొప్పున తినిపించాలని తల్లిదండ్రులకు సూచించారు. చిన్నారులకు సమతుల్యమైన పోషకాహారం అందించడం ద్వారా వారి ఎదుగుదల, ఆరోగ్యం మెరుగుపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఏ. శారద, ఏఎన్ఎం శిరీష, ఆశా కార్యకర్త కృపమ్మ, మహిళా పోలీసు స్వాతి పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థుల్లో మానసిక వికాసం





(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 7)

సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథంతో పాటు మానసిక వికాసం, సృజనాత్మక ఆలోచనా శక్తి పెంపొందుతాయని ఎంఈవో అబ్దుల్ సత్తార్ అన్నారు. బుధవారం స్థానిక ఎంఎస్ఎన్ కందులాపురం పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించిన ఎంఈవోగారు, వారి విద్యా ప్రగతిపై ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఫార్మేటివ్ అసెస్మెంట్ 2 జవాబు పత్రాలను పరిశీలించి, విద్యార్థుల సమాధానాల తీరు, అభ్యసన స్థాయిలను పరిశీలించారు. విద్యార్థులు ఏయే అంశాల్లో మెరుగైన ప్రతిభ కనబరుస్తున్నారు, ఇంకా ఏ అంశాల్లో అదనపు శ్రద్ధ అవసరమో ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ సందర్భంగా ఎంఈవో అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచే విద్యార్థులకు సాంకేతిక ఆధారిత అభ్యసనను అందించడం వల్ల పాఠ్యాంశాలపై ఆసక్తి పెరగడంతో పాటు విషయాలను సులభంగా అర్థం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. దృశ్య, శ్రవణ పరికరాల ద్వారా బోధన చేయడం వల్ల విద్యార్థులలో నేర్చుకున్న విషయాలు ఎక్కువ కాలం జ్ఞాపకంలో నిలిచే అవకాశం ఉంటుందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని కేవలం వినోదం కోసం కాకుండా విద్యాభివృద్ధికి ఉపయోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు నిత్యం కొత్త విషయాలను తెలుసుకోవడంతో పాటు బహుళ భాషలపై పట్టు సాధించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. పుస్తక పఠనంతో పాటు సాంకేతిక వనరులను సద్వినియోగం చేసుకుంటూ ప్రశ్నించే, పరిశీలించే, విశ్లేషించే అలవాటును పెంపొందించుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల వ్యక్తిగత అభ్యసన స్థాయిలను గుర్తించి, అవసరమైన చోట ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకాన్ని ఎంఈవో పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం రుచి చూసి, భోజనం నాణ్యత, రుచి, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన భోజనం అందేలా సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

జిల్లా పోలీస్ శాఖలోకి 'జానీ'



నేరాల ఛేదనకు మరో బలం
మాదక ద్రవ్యాల గుర్తింపు, నేరస్థుల ట్రాకింగ్‌లో దిట్ట
శిక్షణలో తృతీయ స్థానం, కాంశ్య పతకం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, అక్టోబర్ 7)
జిల్లా పోలీస్ శాఖలో డాగ్ స్క్వాడ్ మరింత బలోపేతమైంది. మంగళగిరి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని 6వ బెటాలియన్ కెనైన్ ట్రైనింగ్ సెంటర్‌లో 10 నెలల పాటు ప్రత్యేక శిక్షణ పొందిన 'జానీ' అనే బెల్జియం మలనాయిస్ జాతికి చెందిన నూతన జాగిలం బుధవారం జిల్లా పోలీస్ శాఖకు చేరింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ జానీని పరిశీలించి అభినందించారు. మాదక ద్రవ్యాలను పసిగట్టడంతో పాటు నేర పరిశోధనలో కీలకమైన ట్రాకింగ్, క్లూ గుర్తింపు విభాగాల్లో జానీకి డ్యూయల్ ట్రైనింగ్ ఇచ్చినట్లు ఎస్పీ తెలిపారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన జానీ తృతీయ స్థానంలో నిలిచి కాంశ్య పతకం సాధించిందని, ఈ సందర్భంగా ఎస్పీ పతకాన్ని అందజేసి ప్రత్యేకంగా అభినందించడంతో పాటు నగదు బహుమతితో సత్కరించారు. గతంలో ఒక్కో జాగిలానికి ఒకే విభాగంలో శిక్షణ ఇచ్చేవారని, మాదక ద్రవ్యాల గుర్తింపు లేదా ట్రాకింగ్‌లో ఏదో ఒక అంశంలో మాత్రమే శిక్షణ ఉండేదని ఎస్పీ వివరించారు. అయితే జానీకి రెండు విభాగాల్లోనూ సమర్థంగా పనిచేసేలా డ్యూయల్ ట్రైనింగ్ అందించడం ప్రత్యేకతగా పేర్కొన్నారు. కేసుల ఛేదన, నేరస్థుల గుర్తింపు, మాదక ద్రవ్యాల నియంత్రణలో జానీ సేవలు జిల్లా పోలీస్ శాఖకు ఎంతో ఉపయోగపడతాయని ఎస్పీ తెలిపారు. డాగ్ స్క్వాడ్ సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. నేర పరిశోధనలో కీలక పాత్ర పోషించే జాగిలాల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నూతన జాగిలం రాకతో జిల్లా పోలీస్ శాఖలో డాగ్ స్క్వాడ్ సంఖ్య 10కి చేరిందని ఎస్పీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ బి రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎన్ సుధాకర్, ఆర్ఐ పెద్దయ్య, ఆర్ఎస్ఐ వెంకటేశ్వర్లు, డాగ్ స్క్వాడ్ ఇన్‌చార్జ్ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పి సునీల్ కుమార్, హ్యాండ్లర్లు బి వి కృష్ణ, టి వి రత్నం, తదితరులు పాల్గొన్నారు.





వేంపలెల్లో దసరా ఉత్సవాల పుస్తకాలు ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, వేంపల్లె, అక్టోబర్ 7)
పట్టణంలో 122 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో 2026 దసరా ఉత్సవాలను పురస్కరించుకుని రూపొందించిన దసరా శరన్నవరాత్ర ఆహ్వాన పుస్తకాలను వేంపల్లె ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ముందుగా ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో ఆలయంలో దసరా ఉత్సవాల ఆహ్వాన పుస్తకాలను పూజించి ఆవిష్కరించారు. ఈ నెల 11వ తేది నుండి 21వ తేది వరకు దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. 10 రోజుల పాటు వాసవి మాత వివిధ అవతారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు.ఉత్సవాల్లో భాగంగా 20వతేది రాత్రి వివిధ వేషధారణలు,మంగళ వాయిద్యాలు,కనక తప్పెట్లు, బాణసంచాలు, విద్యుత్ దీపాల నడుమ వాసవి మాత గ్రామోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నారు. ప్రతి రోజు శ్రీ వాసవి కళ్యాణ మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు, తదితర వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాల వివరాలు, విశిష్టత, ఆధ్యాత్మికత, సాంస్కృతిక సంప్రదాయాలను, ఉత్సవాల్లో అమ్మవారి అలంకారాల వివరాలు ప్రజలకు చేరువ చేసేలా ప్రత్యేక పుస్తకాలను రూపొందించినట్లు తెలిపారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలకు భారీ స్వాగత ముఖద్వారాలు, పందిర్లు, ఆలయంలో విద్యుత్ దీపాలంకరణతో పాటు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

'సెరిబ్రల్ పాల్సీ' పై అవగాహన తప్పనిసరి
డాక్టర్ దాసరి చంద్రశేఖర్



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, అక్టోబర్ 7)
బుధవారం ఉదయం ఉప్పుటూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రం వద్ద ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ 'సెరిబ్రల్ పాల్సీ' పై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ 'సెరిబ్రల్ పాల్సీ' అనేది చిన్న పిల్లలలో వచ్చే మెదడుకు సంబంధించిన వ్యాధి అని, దీని గూర్చిన అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని, ఈ వ్యాధి మెదడు ఎదుగుదలలో లోపాలు లేదా మెదడుకు ఆక్సిజన్ సరిగా అందకపోవడం వల్ల సంభవిస్తుందని, ముఖ్యంగా ప్రెగ్నెన్సీ సమయంలో రూబెల్ల వంటి టార్చ్ ఇన్ఫెక్షన్లు లేదా ప్రసవ సమయంలో డెలివరీ ఆలస్యంగా అవ్వడం, పుట్టేటప్పుడు బిడ్డ తలకు గాయాలు తగలడం, తక్కువ బరువుతో పుట్టడం, లేదా పుట్టిన తర్వాత మెదడుకి తీవ్రమైన గాయాలు, మెదడు వాపు, మెనింజైటిస్, జాండిస్ వంటి ఇన్ఫెక్షన్ల కారణంగా సంభవిస్తుందని, 3 నుండి 6 నెలలు దాటినా శిశువు తల నిలపలేకపోవడం, బోర్లా పడడం, పాకటం, కూర్చోవడం నడవడం వంటి మైలురాళ్లలో జాప్యం, కాళ్లు, చేతులు సాధారణం కంటే గట్టిగా బిగుసుకుపోవడం లేదా పూర్తిగా వదులుగా ఉండటం, చేతులతో వస్తువులను పట్టుకోలేకపోవడం, నోటి నుండి ఎక్కువగా చొంగ కార్చడం, ఆహారం మింగడంలో ఇబ్బంది వంటి లక్షణాలు ఉంటే సెరిబ్రల్ పాల్సీ అయ్యే అవకాశం ఉందని, ఈ వ్యాధి రాకుండా ఉండాలంటే ముందు జాగ్రత్తగా ప్రెగ్నెన్సీ టైంలో ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లు, చేపలు వంటి పౌష్టికాహారం తీసుకోవాలని, మానసిక ఒత్తిళ్లకు దూరంగా ఉండాలని, క్రమం తప్పకుండా గైనకాలజిస్ట్ను సంప్రదించి, వారి సూచనలు పాటించాలని, మీ చుట్టుపక్కల ఎవరైనా 'సెరిబ్రల్ పాల్సీ' పిల్లలు ఉంటే వారిపై సానుభూతి చూపడం కాకుండా వారికి చేయూత నిచ్చి, సమాజంలో వారికి సమాన అవకాశాలు అందేలా చూడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బాలశ్యామల, ఆయా, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంగన్ వాడి ఉత్సవం



(షణ్ముక వెలుగు, త్రిపురాంతకం, అక్టోబర్ 7)
త్రిపురాంతకం ఎస్సీ 1 అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ ఉత్సవ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజకీయ జీవితం ప్రారంభమై 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అంగనవాడి ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రాల నిర్వహణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 60.40 రేసియంలో బడ్జెట్ కేటాయిస్తున్నారు అని బిజెపి అధ్యక్షులు మున్ని మల్లికార్జున వివరించారు. అంగన్వాడి కేంద్రంలో గర్భవతులకు బాలింతలకు బాల సంజీవని కిట్టు, బియ్యం తోపాటు కందిపప్పు, నూనె, పాలు, గుడ్లు అందజేస్తున్నారు. 7 నెలల నుండి 3 సంవత్సరాలు పిల్లలకు రెండున్నర కిలోల బాలామృతం పాలు 2.500 లీటర్లు 25 కోడిగుడ్లు అందజేస్తున్నారు. అన్ని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు అంగన్వాడి విభాగం వివరంగా తెలియజేయడం జరిగింది. అదే విధంగా 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడి కేంద్రానికి ప్రతిరోజు ఉదయం 9 గంటలకు పంపించాలని, ప్రీస్కూల్ పిల్లలకు 9.30 గంటలకు ఉడికించిన గుడ్డుతో పాటు మధ్యాహ్నం 12 గంటలకు వేడి భోజనం మెనూ ప్రకారం అందజేస్తారన్నారు. 2.30 గంటలకు 100 మిల్లీలీటర్లు పాలు అందజేస్తారు. ప్రీ స్కూల్ పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తారు. ఈపిపి1 బుక్స్ 3 సంవత్సరాల నుండి 4 సంవత్సరాల పిల్లలకు, 4 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల పిల్లలకు పిపి2 బుక్స్ ఇస్తారన్నారు. ఇంగ్లీషు, తెలుగు వర్క్ బుక్, యాక్టివిటీ బుక్ తోపాటు డ్రాయింగ్ బుక్ ఇస్తారని చెప్పారు. ఆర్ఎల్ఎం మెసేజ్ ప్రకారం ప్రీ స్కూల్ పిల్లలకు విద్యా బోధన చేస్తారని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి వివరించారు. ఏఎన్ఎం అరుణకుమారి, ఏఎన్ఎం రత్న భాయ్ ఇమ్యునైజేషన్ గురించి తల్లులకు వివరించారు. తదుపరి ఏఎన్ఎం రత్నాబాయి, ఏఎన్ఎం అరుణకుమారి వాళ్లు అంగన్వాడీ టీచర్ బి జ్యోతి, ఆయా ఎన్ మాణిక్యం ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అందరికీ స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో కె రమాదేవి సూపర్వైజర్, ఏఎన్ఎం 1 రత్న భాయ్, ఏఎన్ఎం 2 అరుణకుమారి, ఆశాలు కె శారమ్మ, జె కుమారి, టీ సుశీల, కె రమణ, బిజెపి నాయకులు ఎస్ మున్ని, మల్లికార్జున్, ఎస్ నాగమణి, పి పద్మ, కె ప్రమీల, కె లక్ష్మి, ఏ గురునాథం, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ హంస జిల్లా నూతన కార్యవర్గ వైస్ ప్రెసిడెంట్‌గా పడిడాల సుబ్బారావు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, అక్టోబర్ 7)
ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపీ హంస) బాపట్ల జిల్లా నూతన కార్యవర్గాన్ని బుధవారం బాపట్ల పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఏపీ హంస రాష్ట్ర అధ్యక్షులు అరవ పాల్, రాష్ట్ర కార్యదర్శి రాజా అధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా మండలంలోని చిన్నగంజాం ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న పమిడాల సుబ్బారావును ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీ హంస రాష్ట్ర అధ్యక్షులు అరవ పాల్ నుండి నియమక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పి సుబ్బారావు మాట్లాడుతూ బాపట్ల జిల్లా హంస సంఘ నూతన కార్యవర్గంలో వైస్ ప్రెసిడెంట్‌గా ఎంపికకు సహకరించిన ఏపీ హంస రాష్ట్ర అధ్యక్షులు అరవ పాల్, రాష్ట్ర కార్యదర్శి రాజా లకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి పాటుపడనున్నట్లు తెలిపారు.

వన్యప్రాణుల సంరక్షణ పై ప్రజల్లో అవగాహన పెంచాలి

2కే రన్‌ను ప్రారంభించిన

జిల్లా కలెక్టర్ విజయ సునీత, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, అక్టోబర్ 7)
వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా వన్యప్రాణుల సంరక్షణ, అడవుల పరిరక్షణ పై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో మార్కాపురంలో 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్కాపురంలోని అటవీ శాఖ కార్యాలయం వద్ద బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత, ఇతరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో వన్యప్రాణులు, అటవీ సంపద కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అడవుల విస్తీర్ణాన్ని కాపాడటంతో పాటు వన్యప్రాణుల ఆవాసాలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. అడవుల నరికివేత, వన్యప్రాణుల వేట, అక్రమ రవాణా వంటి చర్యలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రజలు అటవీ శాఖకు సహకరించాలని కోరారు. వన్యప్రాణుల సంరక్షణపై చిన్నారులు, విద్యార్థులు, యువతకు అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్ తరాల్లో పర్యావరణ పరిరక్షణపై బాధ్యతను పెంపొందించవచ్చన్నారు. వన్యప్రాణి వారోత్సవాల ఉద్దేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఇటువంటి అవగాహన కార్యక్రమాలు దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రకృతి సమతుల్యతను కాపాడేందుకు అడవులు, వన్యప్రాణులను పరిరక్షించడం అత్యంత అవసరమన్నారు. ఈ సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా 2కే రన్ కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు వన్యప్రాణులను, అడవులను కాపాడుకోవాలని, తద్వారా ప్రకృతి సమతౌల్యత దెబ్బ తినకుండా సమయానికి వర్షాలు పడతాయని, తద్వారా ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే 2కే రన్‌లో పాల్గొన్న వారిని ఉత్సాహపరుస్తూ రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. అటవీ శాఖ కార్యాలయం నుంచి ప్రారంభమైన 2కే రన్‌లో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత ఉత్సాహంగా పాల్గొని వన్యప్రాణుల సంరక్షణకు సంబంధించిన నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఎఫ్ఓ అబ్దుల్ రవుఫ్, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.






షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

స్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్ట ప్రణాళిక
శాంతియుత వాతావరణంలో
ఎన్నికల నిర్వహణకు పోలీసు యంత్రాంగం అప్రమత్తం

అధికారులకు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ దిశానిర్దేశం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, అక్టోబర్ 7)

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పోలీసు అధికారులు పటిష్టమైన ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పోలీసు అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై ఎస్పీ సమగ్రంగా సమీక్షించారు. ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక ప్రాంతాలు, సున్నితమైన పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. గత ఎన్నికల్లో అల్లర్లు, ఘర్షణలకు పాల్పడిన వ్యక్తులు, రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ గ్రామసభలు, కార్డన్ అండ్ సెర్చ్, పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పదేపదే నేరాలకు పాల్పడే వారిపై జిల్లా బహిష్కరణ, పీడీ యాక్ట్ అమలు చేయడంతో పాటు అవసరమైన సందర్భాల్లో బైండోవర్, ముందస్తు అరెస్టులు, ఇతర చట్టపరమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అక్రమ మద్యం, నగదు, ఇతర ప్రలోభాల పంపిణీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, అక్రమ ఆయుధాల రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు విస్తృత తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. సమస్యాత్మక వ్యక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ





గ్రామాలు, పట్టణాల్లో రూట్ మార్చ్‌లు, ఫ్లాగ్ మార్చ్‌లు, విస్తృత పెట్రోలింగ్ నిర్వహించాలని, అవసరమైన ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా కొనసాగించాలని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, రెచ్చగొట్టే పోస్టులు, వదంతుల వ్యాప్తిపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు, రూట్ మ్యాప్‌లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. అంతర్ జిల్లా సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిఘాను మరింత పటిష్టం చేయాలని, అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి జిల్లా కేంద్రంలోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా ప్రతి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె ప్రకాష్ బాబు, ప్రొద్దుటూరు ఏఎస్పీ విజయకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎన్ సుధాకర్, మైదుకూరు డీఎస్పీ జి రాజేంద్రప్రసాద్, పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్, జమ్మలమడుగు డీఎస్పీ కె వెంకటేశ్వరరావుతో పాటు జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

వరలక్ష్మి 10వ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు



(షణ్ముఖ వెలుగు, ఇంకొల్లు, అక్టోబర్ 7)

ఇంకొల్లు: శ్రీమతి ఆవులమంద వరలక్ష్మి పదో వర్ధంతి సందర్భంగా బుధవారం ఇంకొల్లు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామ్ నాయక్, ఇంకొల్లు ఎంఈఓ, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కమలేశ్వర్, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇంకొల్లు బస్టాండ్ ఆవరణలో సుమారు 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించి ఆమె సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో వరలక్ష్మి భర్త ఆవులమంద సుబ్బయ్య, కుమారులు రామకృష్ణ, కిరణ్, కుమార్తె లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమించిన స్మశానం భూమిని ప్రభుత్వం తరపున స్వాధీనం చేసుకున్న తహశీల్దార్ చిరంజీవి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, అక్టోబర్ 7)

మండలంలోని చింతకుంట గ్రామ సర్వే నెం.219 నందు 0.49 సెంట్లు స్మశానం భూమిని అదే గ్రామానికి చెందిన పిట్టమళ్ళ ఆంజనేయులు ఆక్రమించారు. ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణ చట్టం, 1905 ప్రకారం ఆక్రమణదారునికి నోటీసులు, ఉత్తర్వులు ముందుగానే జారీ చేసినప్పటికీ ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో బుధవారం ఆక్రమణదారుడిని సదరు స్మశానం నుండి తొలగించి, జెసిబి సహాయంతో గాడి కొట్టించి స్మశాన భూమిని ప్రభుత్వం తరపున తహశీల్దార్ కె చిరంజీవి స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హెచ్చరించారు.

గుజ్జల ఈశ్వరయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, అక్టోబర్ 7)

భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య గుండె సంబంధిత సమస్యతో హైదరాబాద్‌లోని స్టార్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ బుధవారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఇటీవల గుండె సంబంధిత సమస్యకు స్టెంట్ చికిత్స పొందిన ఈశ్వరయ్య ఆరోగ్య పరిస్థితిపై ఎమ్మెల్యే వైద్యులను, కుటుంబ సభ్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయనకు అందుతున్న వైద్య సేవలు, ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రిలో ఈశ్వరయ్యను స్వయంగా కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ధైర్యం చెప్పి, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యులు అన్ని విధాలా శ్రద్ధ తీసుకుంటున్నారని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈశ్వరయ్య త్వరగా కోలుకుని సాధారణ ఆరోగ్య పరిస్థితికి చేరుకోవాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆకాంక్షించారు.

కాంట్రాక్ట్ పారామెడికల్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని మూడో రోజూ ఆందోళన

అత్యవసర సేవలకు మినహాయింపు
మిగిలిన విభాగాల విధుల బహిష్కరణ






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, అక్టోబర్ 7)

కాంట్రాక్ట్ పారామెడికల్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి ఎంహెచ్ఎస్ జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన బుధవారం మూడో రోజుకు చేరింది. జిల్లాలోని వివిధ ప్రభుత్వ వైద్య ఆరోగ్య సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో నిరసనలో పాల్గొన్నారు. జిజిహెచ్‌తో పాటు పిహెచ్‌సి, డిహెచ్, ఎంసిహెచ్, సిహెచ్‌సిల్లోని సిబ్బంది ఆందోళనకు మద్దతు తెలిపారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలు అందించిన తమను ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకోవాలని ఉద్యోగులు కోరారు. ఏళ్ల తరబడి కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేకుండా కొనసాగించడం అన్యాయమని పేర్కొన్నారు. తమ దీర్ఘకాలిక సేవలను గుర్తించి క్రమబద్ధీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ సిబ్బందికి 100 శాతం గ్రాస్ జీతం చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించి స్పష్టమైన హామీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసర వైద్య సేవలకు మినహాయింపు ఇచ్చి నాన్ ఎమర్జెన్సీ విభాగాల్లోని సిబ్బంది విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఎపి ఎంహెచ్ఎస్ జెఎసి నాయకులు హెచ్చరించారు. తదుపరి దశలో అత్యవసర సేవలతో పాటు అన్ని విభాగాలకు చెందిన కాంట్రాక్ట్ పారామెడికల్ సిబ్బంది విధుల బహిష్కరణలో పాల్గొంటారని తెలిపారు. సమస్య పరిష్కారమయ్యే వరకు శాంతియుతంగా ఐక్య పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఆందోళనలో ఎపిజిసిఎన్ఎ రాష్ట్ర అధ్యక్షులు, ఎపి ఎంహెచ్ఎస్ జెఎసి కమిటీ సభ్యులు ఎస్.సుమన్, జోన్-3 కోఆర్డినేటర్ ఎం.చిన్న కాశయ్య, ప్రకాశం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.జోయల్, వివి సురేష్‌బాబు, జెఎసి నాయకులు సృజన, నాగరాజకుమారి, సురేష్, స్మిత, జోష్నా, కరిష్మా, ఆది, ప్రియ, హనుమంత్, మాధవరావు, వెంకట్‌రావు, నాయక్, రవి, వెంకట్, ప్రియాంక, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. పలు ఉద్యోగ సంఘాల నాయకులు సంఘీభావం వ్యక్తం చేశారు.

జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి
అక్టోబర్ 10న మండల, గ్రామ కేంద్రాల్లో నిరసనలు
దిష్టిబొమ్మల దహనానికి కార్మిక, రైతు సంఘాల పిలుపు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 7)

ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును పరిరక్షించేందుకు అక్టోబర్ 10న మండల కేంద్రాలు, గ్రామాల్లో నిరసనలు, దిష్టిబొమ్మల దహనం చేపట్టాలని సిఐటియు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘాల జిల్లా కమిటీలు పిలుపునిచ్చాయి. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల హక్కులను హరించే చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. బుధవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆయా సంఘాల ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఎం రమేష్, జుజ్జూరి జయంతిబాబు, నెరుసుల వెంకటేశ్వర్లు, జి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఓటర్లను జాబితా నుంచి తొలగించే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. దీని వల్ల పేదలు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, అణగారిన వర్గాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఓటు హక్కు ప్రతి అర్హత కలిగిన పౌరుడి రాజ్యాంగ హక్కు అని, ఆ హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘం, ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని తెలిపారు. ఓటు అర్హతను నిరూపించే బాధ్యతను పూర్తిగా పౌరులపైనే మోపడం సరికాదన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను, ఫారం-6కు చేసిన సవరణలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ కారణంగా ఓటర్ల జాబితా నుంచి తొలగించబడిన అర్హులైన పౌరుల ఓటు హక్కును పునరుద్ధరించాలని కోరారు. ఎన్నికల కమిషనర్ల నియామక ప్రక్రియపైనా నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం స్వతంత్రత, పారదర్శకతను కాపాడే విధంగా నియామక వ్యవస్థలో మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన 2023 చట్టాన్ని సవరించి, ఎంపిక కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తికి స్థానం కల్పించాలని కోరారు. అక్టోబర్ 10న జిల్లాలోని మండల కేంద్రాలు, గ్రామాల్లో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు, ప్రజాస్వామికవాదులు పెద్దఎత్తున పాల్గొని నిరసన చేపట్టాలని పిలుపునిచ్చారు. క్యాండిల్, టార్చ్‌లైట్ ప్రదర్శనలు నిర్వహించి ఎన్నికల సంఘం తీరుపై నిరసన చేపట్టాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును పరిరక్షించేందుకు అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

నిమ్మగడ్డను కలసిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, అక్టోబర్ 7)

మార్కాపురం పట్టణంలోని స్థానిక డిఎస్పీ కార్యాలయం నందు నూతనంగా బాధ్యతలు చేపట్టిన నిమ్మగడ్డ సత్యనారాయణ ను బుధవారం గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



గాంజా టెస్ట్ నిర్వహించిన పోలీసులు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, అక్టోబర్ 7)

స్థానిక ప్రజా వైద్యశాలలో బుధవారం పొన్నలూరు పోలీస్ ఆధ్వర్యంలో గంజాయి పరీక్షలు నిర్వహించారు. దీనిలో భాగంగా పోలీసులు మాట్లాడుతూ మత్తు పదార్థాలకు యువతలు ప్రజలు దూరంగా ఉండాలని వాటి వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సునీల్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వికసిత భారత్ లక్ష్యంగా కడపలో ఘనంగా "సేవా జ్యోతి యాత్ర"

ముఖ్యఅతిథిగా పాల్గొన్న జమ్మలమడుగు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆదినారాయణరెడ్డి

ప్రధాని మోదీ నాయకత్వంలో వేగంగా అభివృద్ధి సాధిస్తున్న దేశం





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, అక్టోబర్ 7)

కడప నగరంలో భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్ ఆధ్వర్యంలో "సేవా జ్యోతి యాత్ర" మరియు "వికసిత భారత్ సంకల్ప సభ" కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జమ్మలమడుగు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చెదిపిరాల ఆదినారాయణరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మన సుబ్బరాయుడు, బీజేపీ కడప జిల్లా ఇన్చార్జ్ చిట్టిబాబు హాజరయ్యారు. కడప నగరంలోని వాజ్‌పేయి సర్కిల్ వద్ద ప్రారంభమైన ఈ సేవా జ్యోతి యాత్ర జిల్లా పరిషత్ ప్రజా భవనం వరకు వైభవంగా కొనసాగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు చేతిలో సేవా జ్యోతిని పట్టుకుని పెద్ద ఎత్తున ర్యాలీగా తరలివెళ్లారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యక్ష ప్రసారాన్ని (లైవ్ స్ట్రీమింగ్) నాయకులు, కార్యకర్తలు అందరూ కలసి వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో దేశం "వికసిత భారత్" వైపు వేగంగా పయనిస్తోందని కొనియాడారు. మోదీ సేవా నిరతిని స్ఫూర్తిగా తీసుకుని కార్యకర్తలు ఎల్లప్పుడూ ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు జి.వి. రమణ, బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్ బాలకృష్ణ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీరం సుబ్బారెడ్డి, చేపూరి శారదమ్మ, బీజేపీ మహిళా మోర్చా జనరల్ సెక్రటరీ సుష్మా రెడ్డి, బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజా నాగేంద్ర, కడప మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శోభా బాయ్, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శివనాయక్, బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, సీనియర్ నాయకురాలు పద్మావతి బాయ్‌తో పాటు జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

ఉప్పలపాడు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 7)

పొదిలి ప్రాజెక్టు పరిధిలోని ఉప్పలపాడు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం ఘనంగా నిర్వహించారు. సిడిపిఓ సుధా మారుతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారుల పోషణ, ఆరోగ్యం, ప్రీ స్కూల్ కార్యకలాపాలపై తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సుధా మారుతి మాట్లాడుతూ స్థానికంగా లభించే ఆహార పదార్థాలతో తక్కువ ఖర్చుతో పోషకాహారాన్ని తయారు చేసి పిల్లలకు అందించాలని సూచించారు. పిల్లలకు పోషణ ప్రేరణ కల్పించడం ద్వారా ఆరోగ్యకరమైన కుటుంబం, సమాజం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అలాగే పిఎంఎంవైవై పథకం ద్వారా అందే ఆర్థిక సహాయం, అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే ప్రీ-స్కూల్ కార్యకలాపాల గురించి వివరించారు. అంగన్‌వాడీ ఉత్సవంలో భాగంగా కార్యకర్తలను. హెల్పర్లను సత్కరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ప్రసన్న, అంగన్‌వాడీ కార్యకర్తలు పుష్ప, తిరుపతమ్మ, హెల్పర్లు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలి

గుడ్లూరులో ఐద్వా, సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

(షణ్ముఖ వెలుగు, గుడ్లూరు, అక్టోబర్ 7)

పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని, ఐద్వా సిఐటియు ఆధ్వర్యంలో, గుడ్లూరు లో శివాలయం దగ్గర ఆందోళన చేపట్టి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు, సుంకర విజయలక్ష్మి, గుడ్లూరు మండల కార్యదర్శి కొట్టే ప్రసన్న, మాట్లాడుతూ, ధరలు విపరీతంగా పెరిగినందున, పేద ప్రజలు, బడుగు బలహీన వర్గాలు, దళిత గిరిజన వర్గాల వారు కొని తినలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలపై భారాలు వేస్తూ, కార్పొరేట్లకు పెద్ద ఎత్తున రాయితీలు కల్పిస్తుందని వారు ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి, పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగాయి, కూరగాయల ధరలు నిత్యవసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ధరలను ప్రభుత్వం నియంత్రించాలి. ఆ దిశలో ప్రభుత్వ అడుగులు లేవు. ధరల పెరుగుదల వలన నిరుపేదలు ఆకలితో అల్లాడిపోతున్నారు. వెంటనే ప్రభుత్వం పెంచిన ధరలు తగ్గించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం గా డిమాండ్ చేస్తున్నాం. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం నీరుగార్చినందున పనులు లేకుండా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గోరుచుట్టు పై రోకటి పోటు లాగా ధరలు రోజురోజుకీ పెరిగిపోవడం వలన నిరుపేదలు కొనలేని స్థితి ఏర్పడిందని పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని, పెంచిన నిత్యవసర ధరలను తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి సాధించుకుంటామని ఆయన ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు, సుంకర విజయలక్ష్మి, కొట్టే ప్రసన్న , పల్లాపు మల్లేశ్వరి, కొమరగిరి జేలిదమ్మ, మాణికల సుప్రజ, కొమరగిరి లక్ష్మీకాంతమ్మ,ా. అనూష, కొమరగిరి కొండమ్మ, కొప్పోలు నారాయణమ్మ, పొట్లూరి కోటమ్మ, సిఐటియు మండల కన్వీనర్ కొట్టే వెంకయ్య, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి గుత్తి మల్లికార్జున, నేలటూరి తిరుపాల్, ఎం వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, కొమరగిరి వెంగయ్య, పొట్లూరి మల్లికార్జున, పొట్లూరి తిరుమలరావు, కొప్పోలు వెంకటేష్, కొమ్మి అచ్చమ్మ, కొమరగిరి నాగేశ్వరరావు , శ్రీలక్ష్మి, కొమరగిరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.





ఏపీ హంస బాపట్ల జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, అక్టోబర్ 7)

ఆంధ్రప్రదేశ్ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపీ హంస) బాపట్ల జిల్లా నూతన కార్యవర్గాన్ని బాపట్ల పట్టణంలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియ ద్వారా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీ హంస రాష్ట్ర అధ్యక్షులు అరవ పాల్ , రాష్ట్ర కార్యదర్శి రాజా మరియు ఇతర రాష్ట్ర కార్యవర్గ సభ్యుల సమక్షంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించబడింది. ఏపీ హంస రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బొక్క కిరణ్ గారు ఎన్నికల అధికారిగా, ఎన్నికల పరిశీలకులుగా యెంటి శ్రీనివాసరావు గారు వ్యవహరించి, బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యుల ఎన్నికలను నిర్వహించారు. జిల్లా నూతన కార్యవర్గం అధ్యక్షులు పసుమర్తి శ్రీనివాసరావు,కార్యదర్శి జస్ట్ సుధాకర్ కోశాధికారి ఎన్. సుబ్బారావు,వైస్ ప్రెసిడెంట్ పమిడాల సుబ్బారావు తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఓటింగ్ ప్రక్రియ ద్వారా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అరవ పాల్ మాట్లాడుతూ, అనేక క్యాడర్లతో కూడిన మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఉద్యోగులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న ఏపీ హంసలో బాపట్ల జిల్లా కార్యవర్గం ఏర్పాటు కావడం సంతోషకరమైన విషయమని తెలిపారు.బాపట్ల జిల్లాలోని అన్ని క్యాడర్ల ఉద్యోగులు ఏపీ హంస అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉద్యోగుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఏపీ హంసపై విశ్వాసంతో జిల్లా కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడానికి సహకరించిన ఉద్యోగులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా, ఉద్యోగాల రెగ్యులరైజేషన్ మరియు 100% గ్రాస్ శాలరీ అమలు కోసం ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్న ఉద్యోగులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై, తమ సమస్యలను రాష్ట్ర అధ్యక్షులు అరవ పాల్‌కి వివరించి రిప్రజెంటేషన్ సమర్పించారు. ఉద్యోగుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర అధ్యక్షులు వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లాలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, సూపర్వైజర్లు, వివిధ క్యాడర్లకు చెందిన ఉద్యోగులు, ఏపీ హంస సభ్యులు పాల్గొన్నారు.

9న రౌండ్ టేబుల్ సమావేశం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 7)

ఈ నెల 9న మార్కాపురం ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరగనున్న దళిత, ముస్లిం మైనార్టీలు, కుల, ప్రజా సంఘాల రాజకీయ పార్టీ ల రౌండ్ టేబుల్ సమావేశానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రానున్నట్లు పొదిలి మండల ఎంఆర్పిఎస్ నాయకులు తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక పొదిలి వర్కింగ్ జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ నందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తౌషిక్ కుటుంబానికి న్యాయం జరగాలని ఈ నెల 9న మార్కాపురంలో జరిగే దళిత, కుల, ప్రజాసంఘాల, రాజకీయపార్టీల రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు పొదిలిలోని ముస్లిం పెద్దల్ని అత్యవసర ంగా కలిశామన్నారు. ఈ సమావేశానికి ఎంఆర్పిఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల కర్నూలు జిల్లా ఇంచార్జ్ దుమ్ము వెంకటేశ్వర్లు చిన్న మాదిగ, లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ చంద్రశేఖర్, సిపిఐ పొదిలి మండల ప్రధాన కార్యదర్శి కె వెంకటరత్నం హాజరుకానున్నారు. సింగరాయకొండ శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్‌లో అనుమానస్పద రీతిలో మృతి చెందిన సయ్యద్ తౌషిక్ వారి తల్లి మౌలాబి ప్రేరేపిత ఆత్మహత్య పై సీబీఐ విచారణ జరిపించాలనే డిమాండ్‌తో అక్టోబర్ 12న ఛలో కలెక్టరేట్ విజయవంతం కోసం పొదిలి మండల ఎంఆర్పిఎస్ నాయకులు వేల్పుల సురేష్, బెంజ్ మ్యాన్, కిరణ్, హాఫిరస్, హైజా, చైతన్య, హనోక్, కృపా, జక్కరయ్య, రహంతుల్లా, సునీల్, క్రాంతి, ధినేష్, అజిత్, మోజేష్, జోసెఫ్‌లు పాల్గొన్నారన్నారు.



మోదీ జన్మదినం సేవా సంకల్పంతో కదం తొక్కిన బీజేపీ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, అక్టోబర్ 7)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దోర్నాల బస్టాండ్ ఆవరణంలో బీజేపీ ఆధ్వర్యంలో సేవా సంకల్ప కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ నాయకుడు పీవీ కృష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ ఎల్ఈడీ స్క్రీన్‌పై దిల్లీలో జరిగిన కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వీక్షించారు. ఈ సందర్భంగా పీవీ కృష్ణారావు మాట్లాడుతూ దేశ ప్రగతికి దృఢమైన దిశానిర్దేశంతో మోదీ ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రజా సంక్షేమం, దేశ ఆర్థిక ప్రగతి, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మోదీ జన్మదినాన్ని కేవలం వేడుకగా కాకుండా సేవకు ప్రతీకగా మలచాలనే సంకల్పంతో నెలరోజుల పాటు సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా నిర్వహించేందుకు బీజేపీ శ్రేణులు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం మాటలకే పరిమితం కాకుండా ప్రజల భాగస్వామ్యంతో కార్యరూపం దాల్చాలని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తయ్యే నాటికి భారత్‌ను ప్రపంచ స్థాయిలో మరింత బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం సేవా సంకల్ప జ్యోతి ర్యాలీ నిర్వహించారు. దోర్నాల బస్టాండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని నాలుగు ప్రధాన వీధుల మీదుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆసుపత్రి వ్యర్థాలు కాలువల్లో వేస్తే చర్యలు తప్పవు

మడూర్ కాలువలో ఫిర్యాదులతో కమిషనర్ ఆకస్మిక తనిఖీలు





(షణ్ముఖ వెలుగు, ప్రొద్దుటూరు, అక్టోబర్ 7)

పట్టణ పారిశుద్ధ్యం, ప్రజారోగ్య పరిరక్షణపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మడూర్ కాలువలో ఆసుపత్రులకు సంబంధించిన వ్యర్థాలు వేస్తున్నారంటూ స్థానికుల నుంచి ఫిర్యాదులు అందడంతో మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ బుధవారం పలు ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యాలు, వైద్యులతో మాట్లాడిన కమిషనర్ బయోమెడికల్ వ్యర్థాలను నిబంధనలకు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతిలో సేకరించి, వేరు చేసి, సంబంధిత విధానాల ప్రకారం డిస్పోజల్ చేయాలని స్పష్టం చేశారు. కాలువలు, రహదారులు, ఖాళీ స్థలాలు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో ఆసుపత్రి వ్యర్థాలను వేయడం వల్ల ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు. పెద్ద ఆసుపత్రులు ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ ప్రణాళికను రూపొందించుకుని, వ్యర్థాల సేకరణ, నిల్వ, తరలింపు, డిస్పోజల్ ప్రక్రియలను ప్రతిరోజూ పర్యవేక్షించేలా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజారోగ్యం విషయంలో రాజీ ఉండదు. ఆసుపత్రుల నుంచి వెలువడే వ్యర్థాలు ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా బయటకు రాకుండా నిబంధనల ప్రకారం నిర్వహించాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే మున్సిపల్ చట్టాల ప్రకారం చర్యలు తప్పవు అని కమిషనర్ హెచ్చరించారు. పట్టణంలో పారిశుద్ధ్య ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు కాలువలు కలుషితం కాకుండా, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేలా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు.

ఈ తనిఖీల్లో అసిస్టెంట్ టౌన్ ప్లానర్ కృష్ణ సింగ్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ చంద్రమోహన్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ వినోద్, తదితరులు పాల్గొన్నారు.

పోషణతోనే ఆరోగ్యకరమైన తరానికి బలమైన పునాది

పోషకాహార లోపం లేని జిల్లాగా కడపను తీర్చిదిద్దడమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి







(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, అక్టోబర్ 7)
జిల్లాలో ఆరోగ్యం, పోషణ సూచీల్లో గణనీయమైన పురోగతి సాధించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. పోషకాహార లోపం లేని జిల్లాగా కడపను తీర్చిదిద్దడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కలెక్టరేట్ సభాభవన్‌లో జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారత శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 9వ జాతీయ పోషణ మాసం 2026 జిల్లా స్థాయి కార్యక్రమానికి కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ మాసాన్ని కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజల భాగస్వామ్యంతో సామాజిక ఉద్యమంగా నిర్వహించాలన్నారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు సమతుల్య పోషకాహారం అందించడం, రక్తహీనతను తగ్గించడం, ఆరోగ్యంపై అవగాహన పెంచడం ద్వారా ఆరోగ్యకరమైన తరాన్ని తీర్చిదిద్దవచ్చన్నారు. పిల్లల ఆహారంలో పప్పుధాన్యాలు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, పాలు వంటి పోషక పదార్థాలను సమతుల్యంగా చేర్చాలని సూచించారు. అధికంగా తయారీ ప్రక్రియకు గురైన చిరుతిళ్లు, శీతల పానీయాలు, బిస్కెట్లు, చాక్లెట్లు వంటి వాటి వినియోగాన్ని తగ్గించి స్థానికంగా లభించే సహజ ఆహారాన్ని అలవాటు చేయాలన్నారు. పిల్లల జీవితంలో తొలి రెండేళ్లు మెదడు అభివృద్ధికి అత్యంత కీలకమైనవని తెలిపారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా మాట్లాడుతూ 'మన అంగన్‌వాడీ–మన బాధ్యత' అనే భావనను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు భాగస్వాములు కావాలని సూచించారు. అంగన్‌వాడీలను దత్తత తీసుకుని బొమ్మలు, పుస్తకాలు, అభ్యసన సామగ్రి అందించేందుకు ముందుకు రావాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో పోషణ తోటలను అభివృద్ధి చేయాలని, స్థానికంగా పండించే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లను పిల్లల పోషణకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోషణ మాసంలో పోషణ మేళాలు, పోషక వంటకాల ప్రదర్శనలు, సామూహిక భోజన రుచి పరీక్షలు, ప్రధానమంత్రి మాతృ వందన యోజన ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. డీఎంహెచ్ఓ యుగంధర్ మాట్లాడుతూ పోషణ మాసం కార్యక్రమాలు కాగితాలకే పరిమితం కాకుండా ప్రతి కుటుంబంలో ఆచరణాత్మక మార్పు తీసుకురావాలని అన్నారు. ఆరోగ్య పరీక్షలు, టీకాలు, రక్తహీనత పరీక్షలు, పోషకాహార లోపం ఉన్న పిల్లల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.ఐసీడీఎస్ పీడీ రమాదేవి మాట్లాడుతూ పిల్లల శారీరక, మానసిక, మేధో వికాసానికి తొలి దశలో అందే పోషకాహారం ఎంతో కీలకమన్నారు. తొలి రెండేళ్లలో పిల్లలకు సంపూర్ణ పోషకాహారం అందించడం ప్రతి తల్లిదండ్రి బాధ్యతగా తీసుకోవాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పోషకాహార స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు, సీడీపీవోలు, పర్యవేక్షకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాలు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 7)
మండలంలోని కొల్లూరుపాడు 3 అంగన్వాడీ సెంటర్ లో బుధవారం సిడిపిఓ డి. మాధవి లత ఆదేశాల మేరకు సూపర్వైజర్ కె రమాదేవి ఆధ్వర్యంలో 9వ పోషకాహార మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గర్భవతులు, బాలింతలు, ఇతర తల్లులు అందరు పాల్గొన్నారు. అలాగే పిల్లలకు అంగన్వాడీ వయసు పిల్లలకుపోషకాహారం ప్రోటీన్స్ పోషకాహారం బాగా అందుతుందని తల్లులకు వివరించడం జరిగింది. అందులో మెదడు అభివృద్ధి 85 నుంచి 90% అభివృద్ధి చెందుతుందని, ఎప్పుడూ వేడివేడి ఆహార పదార్థాలే పిల్లలకి అందించాలన్నారు. ఇందులో భాగంగా సూపర్వైజర్ రమాదేవి మన అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందించే తాజా వేడి, వేడి పోషకాహారాన్ని గురించి వివరించారు. సిడిపిఓ ఆదేశాల మేరకు సూపర్వైజర్‌గా రమాదేవి మొదటి 1000 రోజులు చాలా ముఖ్యమైనవని తల్లులకు వివరించారు. చిరుధాన్యాల గురించి తల్లులకు చక్కగా వివరించారు. బాల్య వివాహాల గురించి కూడా తెలియజేశారు. అంగన్వాడీ ఉత్సవం అనే కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కార్యకర్త సంవత్సరాల నుంచి ఐసిడిఎస్ సేవలు లబ్ధిదారులకు అందజేస్తున్నారు. దీంతో అంగన్వాడీ టీచర్ పార్వతి, గీత లను లబ్ధిదారులు ఘనంగా సన్మానించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, గర్భవతులు, బాలింతలు, అంగన్వాడి టీచర్లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

రానున్న స్థానిక ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా

నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

పల్లె నిద్రల ద్వారా గ్రామాల్లో సమస్యలను గుర్తించి, సత్వర పరిష్కారానికి కృషి చేయాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 7)
రాబోయే స్థానిక ఎన్నికల నేపథ్యంలో జరుగుమల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాల పరిస్థితులు, శాంతిభద్రతల అంశాలపై పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక గ్రామాలను గుర్తించి, వాటిపై ప్రత్యేక నిఘా, నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాల్లో పల్లె నిద్రలు నిర్వహించి, గ్రామస్థులతో మమేకమై స్థానిక సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. బీట్ కానిస్టేబుళ్లు తరచుగా గ్రామాలను సందర్శిస్తూ పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. గ్రామాల్లో పాత వివాదాలు, భూ తగాదాలు, కుటుంబ కలహాలు తదితర సమస్యలను ముందుగానే గుర్తించి, అవి శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాత నేరస్తులు, చెడు నడతగల వ్యక్తులు (రౌడీ షీటర్స్) అలవాటు నేరస్తుల కదలికల పై ప్రత్యేక నిఘా ఉంచాలని, బైండ్ ఓవర్ చేయాలని, పోలింగ్ స్టేషన్లు, లొకేషన్లు, వార్డులను క్షేత్రస్థాయిలో సందర్శించి, సమగ్ర సమాచారాన్ని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అతి సమస్యాత్మక ప్రాంతాలలో వ్యక్తులు, గత వివాదాలపై పూర్తి సమాచారం కలిగి ఉండి, ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతమైన వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా ముందస్తు ప్రణాళికతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, సింగరాయకొండ సీఐ శ్రీహరి, జరుగుమల్లి ఎస్ఐ భాగ్యరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలకు రూ.15 లక్షల చెక్కు అందించిన ఏపి ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, అక్టోబర్ 7)
దోర్నాల మండలంలోని చెంచుగూడెం గ్రామంలో ఏపి ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు స్వయం సహాయక సంఘాలకు రూ.15 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం చెంచుగూడెం గ్రామంలో ఐటీడీఏ అధికారులు, అటవీ సిబ్బందితో కలిసి పర్యటిస్తూ గ్రామంలో ప్రధానమైన సమస్య చింతల నుండి మరియపాలెం వరకు రోడ్డు చాలా అధ్వానంగా ఉంది ఆ రోడ్డును పరిష్కరించాలని గ్రామస్తులు కోరడం జరిగింది. తదుపరి అనంతరం గ్రామంలో బిఎస్ఎన్ఎల్ టవర్ నిర్మించాలని గ్రామస్తులు కోరారు త్రాగునీటి సమస్య పరిష్కరించాలని కోరడం జరిగింది. గ్రామంలో విద్యుత్ రోడ్డు రహదారి నిర్మాణానికి అటవీశాఖ అధికారులు అనుమతులు ఇవ్వాలని వారు చాలా ఇబ్బంది పెడుతున్నారని గ్రామస్తులు కోరడం జరిగింది. ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఐటీడీఏ లకు ప్రత్యేకంగా నిధులు గిరిజన ప్రాంతాలకు త్రాగునీరు, సిసి రోడ్లు, విద్యుత్‌కు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వాటిని ప్రతి ఒక్క తాండాకు, గూడేలకు అభివృద్ధి చేయాలని ఐటీడీఏ పిఓ పీవీఎస్ నాయుడుని కోరారు. అనంతరం స్థానిక అధికారులతో మాట్లాడుతూ ఎమ్మార్వో, ఎంపీడీవో, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఐటీడీఏ అధికారులు, గ్రామస్తుల సహకారంతో ప్రతి ఒక్క తండాను, గూడేలను అభివృద్ధి చేసుకోవాలని గ్రామంలో రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు లేని వారికి సకాలంలో మంజూరు చేయాలని రెవిన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యులు పి వెంకటప్ప, ఐటీడీఏ పీవో పీవీఎస్ నాయుడు, గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి, ఐటీడీఏ అధికారులు దోర్నాల ఎమ్మార్వో, ఎంపీడీవో, అటవీశాఖ అధికారులు, గిరిజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







పిచ్చిరెడ్డి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించండి

నగర పంచాయతీ కమిషనర్ కు వినతిపత్రం అందజేత



(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 7)
పొదిలి నగర పంచాయతీ పరిధిలోని పిచ్చిరెడ్డి కాలనీలో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ ఆ ప్రాంత వాసులు పలువురు బుధవారం నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ రామ్మోహన్‌రావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో ప్రధానంగా ఉన్న సమస్యలలో ఒకటైన వీధిలైట్లు ఏర్పాటు చేసి అక్కడి ప్రజలు పడుతున్న సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. రాత్రి వేళల్లో ఆ ప్రాంతాల్లో బయట తిరగాలంటే భయం, భయంగా వెళ్ళాల్సి వస్తుందన్నారు. దయ ఉంచి ఊరికి చివరగా ఉండే తమ పై అధికారులు సానుకూలంగా స్పందించి తమకు కావాల్సిన కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో రాచర్ల సురేంద్ర, వెంకటేశ్వర్లు, పండు, శేఖర్ తదితరులు ఉన్నారు.

మిరియం జయంతి వేళ సేవా స్ఫూర్తి

ప్రభుత్వ ఆసుపత్రిలో భోజన వసతి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, అక్టోబర్ 7)
మిరియం జయంతి సందర్భంగా ఆమె కుమారులు, కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమం నిర్వహించారు. బుధవారం కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, వారి బంధువులు, యాచకులు, మతిస్థిమితం లేని వారికి ఉచిత భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమాన్ని మిరియం కుమారులు డార్విన్, హిమ వర్ధన్, హర్ష వర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహహస్తం సేవా సంస్థ అధ్యక్షులు సుధీర్ బాబు మాట్లాడుతూ కీర్తిశేషులు మిరియం జయంతి సందర్భంగా పేదల ఆకలి తీర్చడం ఎంతో సంతోషకరమని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు స్నేహహస్తం ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్నేహహస్తం సభ్యులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, శివశంకర్, జాన్, ఖాసీం పీరా, అక్బర్ వలీ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐగా సురేష్ భాద్యతలు స్వీకరణ



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, అక్టోబర్ 7)
బాపట్ల జిల్లా చిన్నగంజాం పోలీసుస్టేషన్ నూతన సబ్ ఇన్స్‌పెక్టర్‌గా సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని, శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అసాంఘిక కార్యక్రమా లు,జూదం,అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. బాధ్యతలు స్వీకరించనంతరం పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శు భాకాంక్షలు తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

మీడియేషన్ న్యాయవాదులు, రిఫరల్ జడ్జిలకు ఓరియంటేషన్ కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 7)

ఒంగోలు పట్టణంలోని జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మీడియేషన్ న్యాయవాదులు, రిఫరల్ జడ్జిలకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన మీడియేటర్ న్యాయవాది ఎస్ అరుణాచలం ఆధ్వర్యంలో మీడియేషన్ ప్రక్రియ, కక్షిదారుల మధ్య వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించడంలో మీడియేషన్ యొక్క ప్రాధాన్యత, న్యాయస్థానాల



ద్వారా కేసులను మీడియేషన్‌కు రిఫర్ చేసే విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న వివాదాలను పరస్పర అంగీకారంతో, సత్వరంగా పరిష్కరించేందుకు మీడియేషన్ ఒక సమర్థవంతమైన ప్రత్యామ్నాయ విధానమని వివరించారు. కక్షిదారుల మధ్య సానుకూల వాతావరణాన్ని కల్పిస్తూ, ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం సాధించడంలో మీడియేటర్ల పాత్రపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఏ సత్యానంద్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సిహెచ్‌వి రామకృష్ణ, జిల్లా అదనపు న్యాయమూర్తులు, సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు, మీడియేషన్ న్యాయవాదులు, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మీడియేషన్ విధానం పై మరింత అవగాహన పెంపొందించి, న్యాయస్థానాల్లోని కేసులను సత్వరంగా, సామరస్యపూర్వకంగా పరిష్కరించేందుకు అవసరమైన మార్గదర్శకాలను అందించారు.

మెంటా వెంకట నాగేశ్వరరావు సేవలు మరువలేనివి

నాగేశ్వరరావు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం కమిటీ

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, అక్టోబర్ 7)

నాగేంద్ర స్టూడియో యజమాని మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘ కమిటీ మెంబర్, మెటా వెంకట నాగేశ్వరరావు వైకుంఠ సమారాధన కార్యక్రమం బుధవారం వారి కుటుంబ సభ్యులు మెశీట వెంకట నాగేంద్ర సతీమణి సౌజన్యల ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో వీరభద్ర స్వామి కళ్యాణమండపంలో నిర్వహించారు. ముందుగా మెంటా వెంకట నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి పలువురు ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలు గురించి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు కే,వీ సుబ్బారావు, ట్రెజరర్ పబ్బతి చంద్రశేఖర్, గౌరవ సలహాదారులు తులసి వెంకట శివ నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు కొలిశెట్టి నాగరాజ, వైభవ్ ప్రసాద్, అడ్వకేట్ కమిటీ చైర్మన్ పత్తి నాగేంద్రప్రసాద్, పొలిటికల్ కమిటీ వైస్ చైర్మన్ సముద్రాల సుబ్బారావు (గురు) జిల్లా పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ పత్తి వెంకట నరసింహారావు, జిల్లా జాయింట్ సెక్రెటరీ జొన్నలగడ్డ సుధాకర్, కొలిశెట్టి సుబ్బారావు, ఉద్యోగుల కమిటీ వైస్ చైర్మన్ పబ్బతి చక్రపాణి, మీడియా కమిటీ వైస్ చైర్మన్ చెవుల జయప్రసాద్‌తో పాటు పలువురు కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం వారు మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో దాదాపు 50



సంవత్సరాలుగా మెంట వెంకట నాగేశ్వరరావు అనేకమంది నిరుపేద ప్రజలకు వారి వంతు సహాయ సహకారాలు అందిస్తూ అలాగే బద్వేల్ ప్రాంతంలో అనేక దేవాలయాలకు వారి వంతు విరాళాలు అందజేస్తూ, సంఘంలో ఎవరికి ఏ ఇబ్బంది అవసరం వచ్చిన ఎల్లవేళలా వారి వంతు సహాయ సహకారాలు అందించడంలో వారి సేవలు చిరస్మనీయమన్నారు. మంచితనానికి మారుపేరుగా నిలిచి పదిమందిలో మంచి గుర్తింపు తెచ్చుకుని ఎప్పుడు చిరు నవ్వుతో అందర్నీ ప్రేమ ఆప్యాయతగా పలకరిస్తూ కానరాని లోకాలకు వెళ్ళిన నాగేశ్వరరావు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారు భగవంతుని సన్నిధికి చేరుకోవాలని వారి సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు సర్కిల్ ప్రెసిడెంట్ జూటూరు నాగరాజా, మదలపల్లె సత్యం, కోదండ రామాలయం అధ్యక్షులు పేర్ల జనార్ధన రావు, ప్రైవేట్ ఇంజనీర్ కోట రాఘవేంద్ర, దరిశి సత్యనారాయణ, దర్శి వెంకటేశ్వర్లు, భయ్యా నాగ, కోటా సుశీలమ్మ,మెంటా నాగరాజా, మెంటా బాలయ్య, దరిశా సురేంద్ర, నరసింహతో పాటు పలువురు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు.

అన్నదానం మహాదానం

మెంటా వెంకట నాగేశ్వరరావు వైకుంఠ సమారాధన పురస్కరించుకొని బుధవారం నాగేంద్ర స్టూడియో వద్ద వారి కుమారుడు వెంకట నాగేంద్ర సతీమణి సౌజన్య లక్ష్మి కుటుంబ సభ్యులు పలువురు ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనేకమంది ప్రజలకు రుచికరమైన భోజనాన్ని కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు చేతుల మీదుగా పలువురికి నిర్వహించడం జరిగింది. మెంటా వెంకట నాగేశ్వరరావు వైకుంఠ సమారాధన పురస్కరించుకొని అనేకమంది ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషకరమన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పలువురు ఆకాంక్షించారు.







కాకుమాను రాజశేఖర్‌కు వైకాపా నేతల నివాళి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, అక్టోబర్ 7)

వైకాపా నాయకుడు కాకుమాను రాజశేఖర్ ఆకస్మిక మృతి పార్టీకి, ముఖ్యంగా యువజన విభాగానికి తీరని లోటని మాజీ హోం మంత్రి తానేటి అనిత, మాజీ ఎమ్మెల్యే, వైసిపి యువజన విభాగం రాష్ట్రఅధ్యక్షులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. ఒంగోలు క్లొపేటలోని రాజశేఖర్ నివాసానికి బుధవారం వారు వైకాపా ఒంగోలు ఇన్‌చార్జి చుండూరి రవిబాబు, పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లారు. రాజశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ రాజశేఖర్ ప్రజా సమస్యలపై స్పందిస్తూ పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన నాయకుడని అన్నారు. వైకాపా నాయకుడు కాకుమాను రాజశేఖర్ ఆకస్మిక మృతి పార్టీకి, ముఖ్యంగా యువజన విభాగానికి తీరని లోటని మాజీ హోం మంత్రి తాననేటి అనిత, మాజీ ఎమ్మెల్యే, వైసిపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. ఒంగోలు క్లొపేటలోని రాజశేఖర్ నివాసానికి బుధవారం వారు వైకాపా ఒంగోలు ఇన్‌చార్జి చుండూరి రవిబాబు, పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లారు. రాజశేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ రాజశేఖర్ ప్రజా సమస్యలపై స్పందిస్తూ పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన నాయకుడని అన్నారు. లిడ్ క్యాప్ చైర్మన్‌గా పనిచేసిన సమయంలో ప్రజలకు, సమాజానికి సేవ చేశారని గుర్తుచేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలనే లక్ష్యంతో పార్టీ కోసం



కష్టపడి పనిచేశారని, ఆయన ఆకస్మిక మృతి తీవ్రంగా బాధించిందని తెలిపారు. రాజశేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. జక్కంపూడి రాజా మాట్లాడుతూ యువజన విభాగంలోని నాయకులు, కార్యకర్తలను రాజశేఖర్ ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ ముందుకు నడిపించేవారని తెలిపారు. ఆయన మృతి వైకాపాకు, ముఖ్యంగా యువజన విభాగానికి తీరని లోటని అన్నారు. అంతకుముందు మద్దిపాడు మండలం వెల్లంపల్లి ఆవాస్ హోటల్ వద్ద తానేటి అనిత, జక్కంపూడి రాజాకు వైకాపా యువజన నాయకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో బాపట్ల యువజన జిల్లా అధ్యక్షుడు మేరుగ చందన్, వైకాపా యువజన జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మాదిగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కనకారావు మాదిగ, రాష్ట్ర కార్యదర్శులు మహానందరెడ్డి, పాలడుగు రాజీవ్ , విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు రవీంద్రరెడ్డి, నాయకులు శేషారెడ్డి, దేవా, వినోద్, శ్రీకాంత్, అశోక్‌రెడ్డి, వెంగారెడ్డి, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు. చైర్మన్‌గా పనిచేసిన సమయంలో ప్రజలకు, సమాజానికి సేవ చేశారని గుర్తుచేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలనే లక్ష్యంతో పార్టీ కోసం కష్టపడి పనిచేశారని, ఆయన ఆకస్మిక మృతి తీవ్రంగా బాధించిందని తెలిపారు. రాజశేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. జక్కంపూడి రాజా మాట్లాడుతూ యువజన విభాగంలోని నాయకులు, కార్యకర్తలను రాజశేఖర్ ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ ముందుకు నడిపించేవారని తెలిపారు. ఆయన మృతి వైకాపాకు, ముఖ్యంగా యువజన విభాగానికి తీరని లోటని అన్నారు. అంతకుముందు మద్దిపాడు మండలం వెల్లంపల్లి ఆవాస్ హోటల్ వద్ద తానేటి అనిత, జక్కంపూడి రాజాకు వైకాపా యువజన నాయకులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో బాపట్ల యువజన జిల్లా అధ్యక్షుడు మేరుగ చందన్, వైకాపా యువజన జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మాదిగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కనకారావు మాదిగ, రాష్ట్ర కార్యదర్శులు మహానందరెడ్డి, పాలడుగు రాజీవ్ , విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు రవీంద్రరెడ్డి, నాయకులు శేషారెడ్డి, దేవా, వినోద్, శ్రీకాంత్, అశోక్‌రెడ్డి, వెంగారెడ్డి, అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ నాయకుడు కొలిశెట్టి పవన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయాల్లో రాణించాలి

కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, అక్టోబర్ 7)

ఆర్యవైశ్య సంఘం నేతలు, బీజేపీ సీనియర్ నాయకులు, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ స్టేట్ యువజన సంఘం పొలిటికల్ కమిటీ వైస్ చైర్మన్ కొలిశెట్టి పవన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. వారి పుట్టినరోజును పురస్కరించుకుని కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు పవన్‌ను శాలువా, తలపాగా, పూలమాలలతో ఘనంగా సత్కరించి, ప్రత్యేకంగా కేక్ కట్ చేయించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ, గౌరవ అధ్యక్షులు కేవీ సుబ్బారావు మాట్లాడూతూ కొలిశెట్టి పవన్ బీజేపీ ద్వారా ఆర్యవైశ్యులకు, అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. వారి తండ్రి కొలిశెట్టి రమణయ్య కూడా బీజేపీలో అనేక సంవత్సరాలుగా సేవలందిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని, తండ్రికి తగ్గ తనయుడిగా పవన్ ఆర్యవైశ్య సంఘంలోనూ, రాజకీయంగానూ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం ట్రెజరర్ పబ్బతి







చంద్రశేఖర్, గౌరవాధ్యక్షులు కేవీ సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షులు కొలిశెట్టి నాగరాజా, వైభవ్ ప్రసాద్, గౌరవ సలహాదారులు తులసి వెంకట శివనారాయణ, తమ్మలపంట సురేష్ బాబు, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు తులసి నాగరాజు, వైస్ చైర్మన్ కొలిశెట్టి వెంకట సుబ్బయ్య, యల్లనూరు నాగార్జున, మెడికల్ కమిటీ చైర్మన్ దర్శి సుబ్బారాజ, పబ్లిక్ రిలేషన్ కమిటీ వైస్ చైర్మన్ యాదాళ్ల కృష్ణమూర్తి, జిల్లా జాయింట్ సెక్రెటరీ వల్లశీ కొండు శివకుమార్, యువజన సంఘం స్టేట్ సెక్రటరీ గాజులపల్లె నరసింహ, బచ్చు వెంకట సందీప్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొని పవన్‌కు జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. కొలిశెట్టి పవన్ ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని రాజకీయంగా రాష్ట్రస్థాయిలో మరెన్నో పదవులు అలంకరించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంజునాథ హోటల్ పబ్బతి సురేష్,సుబ్బారావు మదళ్ళ పల్లె హర్ష, జొన్నలగడ్డ శ్రీదర్, భూపాలం రాఘవేంద్రరావు, వడ్లపూడి నాగభూషణం బెస్తవెముల శివకుమార్, అలాగే పట్టణంలోని పలువురు బిజెపి నాయకులు, తదితరులు పలువురు పాల్గొని కొలిశెట్టి పవన్ కు శాలువ, పూలమాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

